**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 11-03-2025 | సంపుటి : 11 | సంచిక : 57 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ప్రభుత్వ సేవల్లో వందశాతం నాణ్యత

ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు
రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాలపై
చంద్రబాబు సమీక్ష



అమరావతి,మార్చి10: ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్దిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని....క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని.... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రాజధాని అమరావతికి రుణాలు.. కేంద్రం కీలక ప్రకటన



న్యూఢిల్లీ, మార్చి 10: రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఆంధ్రప్రదేశ్ ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితి?కి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్‌కు ఆయన తెలిపారు. సోమవారం లోకసభలో వైసీపీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఆ క్రమంలో అందుకు సంబంధించిన అన్ని వివరాలను ఆయన సభలో వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఏపీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటి వరకు ప్రత్యేక సాయం... గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం.. డీఎంకేపై ధర్మేంద్ర ప్రధాన్ ఎదురుదాడి




న్యూఢిల్లీ: నూతన విద్యా విధానం తిభాషా విధానంపై డీఎంకే వైఖరిని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో తప్పుపట్టారు. తమిళనాడు విద్యార్థుల సంక్షేమం పట్ల డీఎంకే కు నిజాయితీ లోపించిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వారు నాశనం చేస్తున్నారని అన్నారు.'భాషాపరమైన అవరోధాలు కల్పించడం ఒక్కటే వారి పని. వాళ్ల రాజకీయాలు చేస్తున్నారు. రాద్ధాంతం చేస్తున్నారు. అది అప్రజాస్వామికం, అనాగరికం" అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జాతీయ విద్యా విధానం తో కేంద్రం హిందీ భాషను బలవంతంగా బలవంతంగా రుద్దుతోందని డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై కేంద్రం, తమిళనాడు మధ్య తీవ్ర ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు.బడ్జెట్ సమావేశాల సెకెండ్ సెషన్ సోమవారంనాడు ప్రారంభమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ డీఎంకే వైఖరిపై విరుచుకుపడటంతో పార్లమెంటులో విపక్షాలు తీవ్ర నిరసన తెలిపాయి. డీఎంకే ఎంపీలు నిరసనకు దిగడంతో 30 నిమిషాల పాటు సభ వాయిదా పడింది. పథకంపై అడిగిన ఒక ప్రశ్నకు.. తమిళనాడు ప్రభుత్వం రెండునాల్కల ధోరణితో వ్యవహిస్తోందని మంత్రి తప్పుపట్టారు. ఎంఓయూపై సంతకం చేసేందుకు మొదటి అంగీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఇప్పుడు వైఖరి మార్చుకుందన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ సహా పలు బీజేపీయేతర రాష్ట్రాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయన్నారు

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం...




అమరావతి/హైదరాబాద్, మార్చి 10: రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించేశాయి. నేటితో నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అవడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.ఇక తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగ్గె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు.

## జగన్ పాలన అలా ఉంది.. హోం మంత్రి అనిత ధ్వజం



అనకాపల్లి: గత జగన్ ప్రభుత్వంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. భక్తుల భద్రతకు వైసీపీ ప్రభుత్వంలో కనీస చర్యలు తీసుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(సోమవారం) ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం జరిగింది. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఉపమాక వెంకన్నకు హోం మంత్రి అనిత పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో మంత్రికి నాయకులు, దేవస్థానం అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ, ప్రసాదాలను వేద పండితులు అందజేశారు. భరతనాట్య కళాకారులను సత్కరించారు. హోం మంత్రి ఆర్థిక సహాయంతో ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఉపమాక వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు.తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు. వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానని అన్నారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

## మా పనితీరుకు అదే నిదర్శనం..మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి: ఉపాధ్యాయుల సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరించామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. అంగన్వాడీలకు సంబంధించిన 4 సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఈ నెల 19వ తేదీన మల్లవల్లిలో జరిగే అశోక్ లైల్యాండ్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొంటున్నానని తెలిపారు. ఏపీకి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు.గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సిన రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు.



ఏపీలో ఇక అలాంటి పరిస్థితులు ఉండబోవని వారికి హామీ ఇచ్చి ఒప్పిస్తున్నామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను జగన్ ప్రభుత్వం రూ.4500కోట్లు పెట్టి దిగిపోయిందని ఆరోపించారు. చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా రూ.1000 కోట్లను తమ ప్రభుత్వం ఆదా చేసిందని తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లోనూ నాణ్యత పెంచామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.ఏపీ జెల్లడ పట్టి నియమిస్తున్న వీసీలే తమకూ కావాలని కేంద్ర ప్రభుత్వం వారిని కోరి తీసుకుపోతోందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. మొదటిసారి గెలుపొందిన ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతి కూడా చాలా అవసరమని భావిస్తున్నామని తెలిపారు. కొందరికి ప్రజలకు ఏం చేయాలి, కేడర్‌తో ఎలా ఉండాలో తెలియట్లేదు కాబట్టి పార్టీపరంగా ఓ సెషన్ ఏర్పాటు చేయాలని కోరారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేల్లో ప్రభుత్వ పెద్దలు చెబితే వినేవారే ఎక్కువగా ఉన్నారని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

# సంపాదకీయం

మంగళవారం 11-03-2025

## చివరి దశకు కశ్మీర్ వ్యవహారం

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. పాక్ ఆక్యూపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్‌ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కారించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్‌కు పిలుపునిచ్చారు. ఈ తరుణంలో.. అసలు భారత్ ఏమనుకుంటుందో అనే సందేహం పాక్ మెదణ్ని తొలిచేస్తున్నట్లుంది. తాజాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్‌లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు.. మంత్రి జైశంకర్‌ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు. అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్‌ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్‌పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్‌కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్‌లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్‌లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్‌తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్‌లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్‌కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే, "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది. మంత్రి జైశంకర్ లండన్‌లో తాజాగా చేసిన వ్యాఖ్యలకు పాకిస్తాన్ నుండి తీవ్రమైన స్పందన వచ్చింది. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. "మార్చి 5న భారత విదేశాంగ మంత్రి జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలను పాకిస్తాన్ తిరస్కరిస్తుందని అన్నారు. భారతదేశం గత 77 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమిస్తుందనీ.. భారత్ ఆక్రమించిన ఆ ప్రాంతంలోని పెద్ద భూభాగాలను ఖాళీ చేయాలని" డిమాండ్ చేశారు. కట్ చేస్తే ఫ్లాష్ బ్యాక్‌లో ఇటీవల.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనికి విరుద్ధంగా శాంతి మంత్రం వల్లించారు. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో.. "కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ యావత్తూ భారత భూభాగమని మంత్రి జైశంకర్ చెప్పడం కొత్తేమీ కాదు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని? ప్రతి భారతీయ రాజకీయ పార్టీ ఖూఐ భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆ మధ్య, న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన సంభాషణలో కూడా జైశంకర్ దీన్ని స్పష్టం చేశారు..పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూ కశ్మీర్ భాగాన్ని తిరిగి తీసుకుంటామంటే.. దాన్ని ఎవరు ఆపుతున్నారు? దాన్ని తిరిగి తీసుకోవద్దని కశ్మీర్ ప్రజలు ఎప్పుడైనా చెప్పారా?" అని ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు. కార్గిల్ యుద్ధంలో కూడా భారతదేశానికి పీఓకెను తిరిగి స్వాధినం చేసుకునే అవకాశం వచ్చిందనీ.. కానీ, అలా చేయడంలో భారత్ ఎందుకు విఫలమైందని అబ్దుల్లా అడిగారు. ఇక, కేంద్రం పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలోనే.. ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న జమ్మూ–కశ్మీర్ భాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా కోరారు. ఇటీవల చైనాతో భారతదేశ సంబంధం కాస్త మెరుగుపడుతుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చైనా గురించి, మాట్లాడుతూ? పర్వత తీర్థయాత్ర మార్గం ప్రారంబంతో కొన్ని పరిణామాలు"ప్రపంచంలో రెండు బిలియన్లకు పైగా జనాభా కలిగిన ఏకైక దేశాలుగా చైనాతో మాకు చాలా, చాలా ప్రత్యేకమైన సంబంధం ఉందనీ.. రెండు దేశాల ఆసక్తులను గౌరవించే, సున్నితత్వాలను గుర్తించే, ఇద్దరికీ ఉపయోగకరంగా ఉండే సంబంధాన్ని భారత్ కోరుకుంటుంది" అని అన్నారు.

## ప్రశ్నార్థకంగా మారిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు

నాగర్ కర్నూలు మార్చి 10, దక్షిణ తెలంగాణాలో పాలమూరు, నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించే బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం) భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారింది. పద్దెనిమిది రోజుల క్రితం టన్నెల్ కూలిన ప్రమాద ఘటనలో ఒక మృతదేహం వెలికి తీయగా మరో ఏడుగురి ఆచూకీ ఇప్పటికి లభించలేదు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యాధునిక సాంకేతికత వినియోగించి రెస్క్యూ చర్యలు చేపట్టినప్పటికి ఆశించిన ఫలితం రావడం లేదు. ఈ దుర్గటన పై ప్రజలు, ప్రతి పక్షాలనుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (రాఃఅ) టన్నెల్లో ఇటీవల జరిగిన ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. ఫిబ్రవరి 22, 2025న ఉదయం 8:30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. ఈ ఘటనపై ప్రభుత్వం, విపత్తు స్పందన బలగాలు, సైన్యం, సింగరేణి సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాయి. సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తమ స్పందనను భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్, నేవీ, జి పి ఆర్, సింగరేణి,స్పెషల్ డాగ్ స్కాడ్ ఇతర సాంకేతిక బృందాలను కేంద్రమంత్రి ఆదేశాలతో రప్పించారు. నిరంతర రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నప్పటికి టన్నెల్ లో కురుకుపోయిన మట్టి, బురద, నీటి ఉట ల కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి గా మారింది. విపక్షాల స్పందన:ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. భారత రాష్ట్ర సమితి (ఃఖీ) నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కుటుంబాలు వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రార్థనలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు సహాయక చర్యలను వేగవంతం చేయాలని,ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితిఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన లో ప్రస్తుతం సహాయక చర్యలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. టన్నెల్లో మట్టి, బురద, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక వ్యూహాలతో పనిచేస్తున్నాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా డామేజ్ అయ్యింది, ఇది సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది. ఈ ప్రమాదం కారణంగా ప్రాజెక్కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రాజెక్ట్ భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. ప్రభుత్వం వారి సురక్షిత రక్షణకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జిపియార్, డాగ్ స్కాడ్, ర్యాట్ మాన్ హోలర్స్, సింగరేణి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో ఒక మృత దేహాన్ని వెలికి తీశారు. మిగిలిన వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ తెగిపోవడం,నీరు, మట్టి, బురద చేరడం సహాయక చర్యలకు ప్రధాన ఆటంకాలుగా నిలిచాయి. ఈ ప్రమాదం రాష్ట్రంలోని ప్రాజెక్ట్ ల భద్రతా ప్రమాణాలపై చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం, రెస్క్యూ బృందాలు, సైన్యం, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కానీ ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు.

## అండర్ గ్రౌండ్ టన్నెల్ సాధ్యమా

మహబూబ్ నగర్, మార్చి 10, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. రోడ్లు ఉంటే అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే వేల కిలోమీటర్ల నిర్మాణం జరిగింది. తాజాగా తెలంగాణలో భూగర్భ మార్గం నిర్మాణంపై దృష్టి పెట్టింది.నుంచి శ్రీశైలం వరకు ప్రస్తుతం ఉన్న రహదారి సుమారు 213 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణ సమయం సాధారణంగా 5 నుంచి 6 గంటలు పడుతుంది. ఈ రహదారి నల్లమల్ల అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళుతుంది, ఇక్కడ రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించబడతాయి. ఈ పరిమితులు, రహదారి పరిస్థితులు. భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ మార్గాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. మార్గంలో ఒక భూగర్భ మార్గం నిర్మించే ఆలోచన గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. అయితే, ఈ ఆలోచన వెనుక ఉన్న కొన్ని సాధ్యమైన కారణాలు ఇలా ఉన్నాయి.: భూగర్భ మార్గం ద్వారా దూరం మరియు సమయం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత 5?6 గంటల ప్రయాణం 3?4 గంటలకు తగ్గే అవకాశం ఉంది. నల్లమల్ల అడవుల్లో వన్యప్రాణులు, రాత్రి పూట రాకపోకల నిషేధం వంటి సమస్యలను నివారించవచ్చు. పర్యాటకం, కనెక్టివిటీ: శ్రీశైలం ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో, ఈ మార్గం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.: అడవుల గుండా రహదారులు విస్తరించడం కంటే భూగర్భ మార్గం పర్యావరణానికి తక్కువ హాని కలిగించవచ్చు. భూగర్భ మార్గంతోపాటు, హైదరాబాద్?శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఎలివేటెడ్ కారిడార్ 62 కిలోమీటర్ల పొడవుంటుందని, దీని నిర్మాణ వ్యయం సుమారు రూ. 7,700 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ ప్రాజెక్ట్‌లో ఒక ఐకానిక్ బ్రిడ్జ్ కూడా భాగంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ రెండు ప్రతిపాదనలు (భూగర్భ మార్గం మరియు ఎలివేటెడ్ కారిడార్) ఒకదానికొకటి పూరకంగా లేదా ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతున్నాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. భూగర్భ మార్గం నిర్మాణం అనేది సాంకేతికంగా సవాలుతో కూడుకున్నది. నల్లమల్ల కొండలు, భౌగోళిక పరిస్థితులు దీన్ని సంక్లిష్టంగా మార్చవచ్చు. ఎలివేటెడ్ కారిడార్‌కే రూ. 7,700 కోట్లు అంచనా వేస్తుంటే, భూగర్భ మార్గం ఖర్చు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇటువంటి పెద్ద ప్రాజెక్టులకు సంవత్సరాల సమయం, పర్యావరణ అనుమతులు, భూసేకరణ వంటివి అవసరం. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు భూగర్భ మార్గం ఒక సాహసోపేతమైన ఆలోచనగా ఉన్నప్పటికీ, ఇది ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. ప్రస్తుతానికి, ఈ మార్గంలో ప్రయాణం కోసం జాతీయ రహదారి 765 రహదారి మాత్రమే అందుబాటులో ఉంది.

## నెలా నెలా చెల్లిస్తాం

హైదరాబాద్, మార్చి 10, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ప్రజలకు మాత్రమే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అనేక వరాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చి ఈ ఏడాది దాటిపోయినప్పటికీ హామీల గురించి ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించినట్టు కనిపించలేదు. ప్రతినెల ఒకటో తారీకు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నప్పటికీ? మిగతా వాటి విషయంలో మాత్రం ప్రభుత్వం ఆ తరహాలో ఉదారత చూపించలేదు. ప్రతినెల ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు.. అంతకుముందు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్లో ఉన్నాయి. దాదాపు ఇవి ఎనిమిది వేల కోట్ల వరకు ఉంటాయని తెలుస్తోంది. తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇక ఉద్యోగులు తమకు రావాల్సిన బిల్లుల మంజూరు చేయాలని సంబంధిత ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రెజరీ ల మీద ప్రభుత్వం అనధికారిక ఆంక్షలు విధించడంతో బిల్లులు మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు.. విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వంపై నిరసన స్వరం వినిపించడం మొదలుపెట్టారు. విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీ ప్రముఖంగా ప్రస్తావిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. దీంతో కీలక నిర్ణయం తీసుకుంది. పెండింగ్ బిల్లులు.. బకాయిల గురించి రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ముందు ఏకరవు పెట్టింది. ఈ సందర్భంగా వాళ్ల సమస్యలను భట్టి సావధానంగా విన్నారు. " పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయి. పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మిగతా బిల్లులు కోసం ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఉదారత చూపించాలి. బిల్లులు మంజూరు కాకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని" ఉద్యోగుల జేఏసీ నాయకులు భట్టి విక్రమార్క ఎదుట వాపోయారు. వారు చెప్పిన విషయాలను విన్న భట్టి విక్రమార్క.. గుడ్ న్యూస్ చెప్పారు. " మాది స్నేహపూర్వక ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు మాకు తెలుసు. ఎన్నికల ముందు మేము ఇచ్చిన హామీలు గుర్తుకే ఉన్నాయి. వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాస్త ఇబ్బందికరంగా ఉంది. ఆయనప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాజీపడేది లేదు. వచ్చే ఏప్రిల్ నుంచి ప్రతినెల 500 నుంచి 600 కోట్ల చొప్పున ఉద్యోగులకు సంబంధించిన 8,000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తాం. ఇకపై కొత్త బకాయిలు లేకుండా చూస్తాం. ఉద్యోగులు బకాయిల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఆర్థికేతర విషయాలను సబ్ కమిటీలో చర్చించి పరిష్కరిస్తాం. ఉద్యోగుల సంబంధించిన ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తాం. ఉద్యోగుల నియామక ప్రక్రియలలో ఎటువంటి ఆలస్యం లేకుండా చూస్తాం. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తామని" భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దీంతో ఉద్యోగుల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కొంతకాలంగా ప్రభుత్వంపై ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో.. భట్టి విక్రమార్క చేసిన ప్రకటన వారిలో సంతోషాన్ని నింపుతోంది

### శంషాబాద్ లో విమానానికి తప్పిన పెను ప్రమాదం

రంగారెడ్డి,శంషాబాద్ విమానాశ్రయంలో గోవా నుంచి వచ్చిన విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇండిగో ఎయిర్ లైన్స్ కు చెందిన 6ఇ6973 విమానం 150 మంది ప్రయాణికులతో గోవా నుంచి విశాఖపట్నం వెళ్తోంది. శంషాబాద్ నుంచి వెళ్తుండగా ఎటిసి అధికారులు ల్యాండింగ్ కు అవకాశం ఇచ్చారు.

## ప్రయాగ్ రాజ్ లో 600 టన్నుల వ్యర్థాలు



లక్నో, మార్చి 10, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా జరిగిన కుంభమేళాకు..దేశం నలుమూలల నుంచి భక్తుల తరలివచ్చారు. సాధారణ భక్తుల నుంచి వీవీఐపీల వరకూ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేసి పులకించిపోయారు. 45రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో..66 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోని నదీతీరంగా భారీగా వ్యర్థాలు పోగుబడ్డాయి. ఇప్పుడు వీటిని తొలగించే ప్రయత్నాలను ముమ్మరంగా చేపట్టింది..యోగి సర్కారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన క్లీన్‌నెస్‌డ్రైవ్‌లో వేలమంది పారిశుద్ధ్య కార్మికులు, గంగా సేవా దూతలు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరంతా సంగం ఘాట్లు, మేళా గ్రౌండ్ రోడ్లు, పర్మనెంట్, టెంపరరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్లను శుభ్రం చేస్తున్నారు. అలాగే.. తాత్కాలిక పైప్ లైన్లు, స్ట్రీట్ లైట్లు, టెంట్లు, పెవిలియన్లను తొలగిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక జరిగిన త్రివేణి సంగమ ప్రాంతంలో..నదిలో తేలుతున్న 600 టన్నుల వ్యర్థాలను సేకరించారు..పారిశుద్ధ్య సిబ్బంది. ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ చేస్తోంది..ప్రభుత్వం. తద్వారా పర్యావరణానికి హాని కలగని విధంగా వాటిని నిర్మూలిస్తోంది. రెండున్నర కిలోమీటర్ల మేర జరుగుతున్న కుంభమేళా క్లీనింగ్ డ్రైవ్‌లో.. 83 భారీ డ్రెడ్జింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే ఆరు లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుక, వ్యర్థాలను తొలగించారు. దాంతో ఇప్పటికే నదీ ప్రవాహం మెరుగుపడింది. కుంభమేళా ప్రాంతంలో వెయ్యి టెన్నిస్ కోర్టులకు సమానమైన ప్రాంతాన్ని ఇప్పటికే శుభ్రం చేశారు..పారిశుద్ధ్య సిబ్బంది. అలాగే మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన లక్షన్నర తాత్కాలిక మరుగుదొడ్లను కూడా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను క్రమపద్ధతిలో ప్రాసెస్ చేసి నైనిలోని బస్వర్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. మరోవైపు కుంభమేళాలో 15 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించిన్ క్లీన్‌డ్రైవ్..ఇప్పటికే రికార్డు సృష్టించింది.

## టెన్త్ పరీక్షలకు అంతా సిద్ధం



హైదరాబాద్, మార్చి 10, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షకు సంబంధించిన పదో తరగతి హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు ఎ కృష్ణా రావు సూచించారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నుంచి కూడా విద్యార్థులు హాల్ టికెట్లను పొందొచ్చని పేర్కొన్నారు. ఒక వేళ ఏదైనా కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలు రాయవచ్చని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230 942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. కాగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 11,544 పాఠశాలలు ఉండగా.. వీటిల్లో దాదాపు 4.97 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. మొత్తం 2,500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు సమీపంలోనే పరీక్ష కేంద్రాలుంటాయని, కంగారు పడాల్సిన అవసరం లేదని కృష్ణారావు చెప్పారు. కాగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

## బీసీ హాస్టళ్లకు మహర్దశ

ఖమ్మం, మార్చి 10,ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావ స్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవ ర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో జలమండలి

హైదరాబాద్, మార్చి 10, వేసవి ఆరంభంలోనే జలమండలి పరిధిలో వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ పెరుగుతోంది. గతేడాది జనవరి, ఫిబ్రవరిలో కలిపి 1,94,747 వాటర్ ట్యాంకర్లను బుక్ చేయగా.. ఈ ఏడాది జనవరిలో 1,19,752, ఫిబ్రవరిలో ఇప్పటికే దాదాపు 1.50 లక్షల ట్యాంకర్లను డెలివరీ చేసినట్లు జలమండలి అధికారిక లెక్కలు చెబుతున్నా యి. నగరంలోని చాలా చోట్ల భూగర్భజలా లు పడిపోవడం, నివాసాల్లోని బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్ల బుకింగ్స్ పెరుగుతు న్నాయి. డెలివరీలు కూడా అదే స్థాయిలో పెరుగుతుండటం గమనార్హం. జలమండలి డెలివరీ చేస్తున్న వాటర్ ట్యాంకర్ల గణాంకాలను పరిశీలిస్తే గతేడాది కంటే ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 40శాతం పెరిగింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ట్యాంకర్లకు మరింత ఎక్కువ డిమాండ్ వచ్చే పరిస్థితులున్నాయి. నగరంలో ఏటా వాటర్ ట్యాంకర్లకు డి మాండ్ పెరుగుతోంది. 2022లో 32శాతం, 2023లో 19శాతం, 2024లో 31శాతం, ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే 37 శాతం డిమాండ్ పెరిగింది. వినియోగదారు ల నుంచి వస్తున్న డిమాండ్‌కు తగ్గట్లుగా ట్యాంకర్‌ను బుక్ చేసిన 24 గంటల్లోనే డెలివరీ చేస్తున్నారు. వాటర్ ట్యాంకర్లకు కొన్ని ప్రాంతాల్లోనే ఎక్కువగా డిమాండ్ ఉండటం గమనార్హం. జలమండలి పరిధిలోని మణికొండ, దుర్గంచెరువు, కూకట్‌పల్లి, ఎస్‌ఆర్‌నగర్, నిజాంపేట్, హీఫీజ్‌పేట్, ఆసిఫ్‌నగర్, అల్వాల్, రాజేంద్రనగర్, జూబ్లీహి ల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌళి, మాదాపూర్, అమీర్ పేట్, తదితర ప్రాంతాల్లో ఎక్కువగా బుకిం గ్స్, డెలివరీలు జరుగుతున్నాయి. కాగా జలమండలి సరఫరా చేసే వాటర్ ట్యాంకర్ల కోసం 24 గంటలు వేచి ఉండాలా అనే ఉద్దేశంతో కొన్ని ప్రాంతాల్లో పలువురు వినియో గదారులు, కమర్షియల్ కాంప్లెక్స్, అపార్ట్‌వెంట్‌ల నిర్వాహకులు ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకుంటున్నారు. వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ పెరుగుతున్నందున జలమండలి అధికారులు ముం దస్తు చర్యలు చేపడుతున్నారు. జలమండలి పరిధిలో గతేడాదిలో 69 ఫిల్లింగ్ స్టేషన్లు, 93 ఫిల్లింగ్ పాయింట్లు, 577 వాటర్ ట్యాంకర్లు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 79 ఫిల్లింగ్ స్టేషన్లు, 123 ఫిల్లింగ్ పాయింట్లు, 907 వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు. ఫిల్లింగ్ పాయింట్ల వద్ద ఒక్కో వాటర్ ట్యాంకర్ నిండేందుకు దాదాపు 8- నిమిషాల సమయం పడుతున్నట్లు గుర్తించి, ఫిల్లింగ్ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గించారు. తద్వారా ఎక్కువ ట్రిప్పులను సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు

# వరంగల్ లో గోల్డ్ లోన్ ఏటీఎం

వరంగల్, మార్చి 10,అర్జెంటుగా డబ్బులు అవసరం పడితే చాలా మంది బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకుంటుంటారు. బ్యాంకుకు వెళ్లి తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకుంటుంటారు. అయితే ఇది కొంచెం టైం టేకెన్ ప్రాసెస్. ముందుగా బ్యాంకుకు వెళితే.. అక్కడున్న గోల్డ్ అప్రైజర్ మన బంగారాన్ని తనిఖీ చేస్తాడు. ఎన్ని క్యారెట్లు.. ఎంత బరువుంది.. ఆ రోజు ధర ఎంతో లెక్కగట్టి బ్యాంకు అధికారులకు చెబుతారు. అప్రైజర్ ఇచ్చే రిపోర్టు ఆధారంగానే బ్యాంకులు గోల్డ్ లోన్ మంజూరు చేస్తాయి. ఆ తర్వాత బ్యాంకు అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి. ఈ ప్రాసెస్ జరగటానికి కొన్ని సార్లు రోజు మె?త్తం పట్టే ఛాన్సు ఉంటుంది.ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లేదు. నిమిషాల వ్యవధిలోనే బంగారంపై గోల్డ్ లోన్ పొందొచ్చు. ఈ మేరకు గోల్డ్‌లోన్ ఏటీఎంలు అందుబాటులోకి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో ఈ గోల్డ్ లోన్ ఏటీఎం ప్రారంభించారు. దేశంలోనే తొలిసారి ప్రయోగాత్మకంగా వరంగల్‌లో గోల్డ్ లోన్ ఏటీఎం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఎంవీరావు తెలిపారు. ఈ గోల్డ్ లోన్ ఏటీఎం ద్వారా చాలా సులభంగా లోన్ తీసుకోవచ్చునని చెప్పారు. ఈ యంత్రం వల్ల బ్యాంకు సిబ్బందికి, అలాగే ఖాతాదారుడికి సమయం ఆదా అవుతుందని అన్నారు. వరంగల్ నగరంలో విజయవంతమైతే దేశంలో మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఎలా పని చేస్తుందం టే..?కొత్తగా ప్రారంభించిన గోల్డ్‌లోన్ ఏటీఎం ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్) సాంకేతికతతో రూపొందించారు.కేవలం 10 నుంచి 12 నిమిషాల్లోనే ఆధార్ కార్డు, మొబైల్ నంబరు ఆధారంగా ఏటీఎం సాయంతో గోల్డ్‌లోన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.లోన్ కావాలనుకునేవారు బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు నెంబర్, మె?బైల్ నెంబర్ ఏటీఎం మిషన్ అడిగే ఆప్షన్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.ఆ తర్వాత బంగారు ఆభరణాలు మిషన్‌లోని బాక్సులో వేయాలి.ఏఐ టెక్నాలజీ ద్వారా బంగారం నాణ్యత, బరువును, ఆరోజు ఉన్న మార్కెట్ ధరను లెక్క కడుతుంది. దాని ప్రకారమే చెల్లింపులు ఉంటాయి.పై ప్రక్రియ పూర్తయిన తర్వాత గోల్డ్‌లోన్ ఏటీఎం ద్వారా 10 శాతండబ్బులు తీసుకోవచ్చు.మిగతా నగదును ఖాతాదారుడి అకౌంట్‌లో జమ అవుతాయి.ప్రస్తుతం సెంటల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారలకు మాత్రమే గోల్డ్‌లోన్ ఏటీఎం ద్వారా లోన్లు తీసుకునే ఛాన్స్ ఉంది.

# ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్ లో ముంచేస్తున్నారు...

హైదరాబాద్, మార్చి 10,హైదరాబాద్‌లో మరో అతిపెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన 'పే పాల్' యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు.. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది. అలాగే, భారీగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది.

హైటెక్ సిటీలోని పత్రికా నగర్ వేదికగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా ఆగడాల గురించి.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ స్కాంలో భాగంగా ఇప్పటివరకు 63 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఈశాన్య దేశాలకు చెందిన వాళ్లే ఉన్నారని తెలిపారు. అమెరికాకి చెందిన పే పాల్ అనే యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. అధునాతన సాఫ్ట్ వేర్లు (ఐబీమ్, ఎక్స్ లైట్) ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్టు వివరించారు.

# ఇక రాహుల్ మార్క్ కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 10, కాంగ్రెస్ పార్టీ అంటే అంతర్గత ప్రజాస్వామ్యానికి పెట్టింది పేరు. నాయకులు ఎవరికి వారు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటారు. స్వేచ్ఛ ఉంది కదా అని తమకు అనుగుణంగా మలుచుకుంటూ పార్టీ లైన్ దాటుతుండే వారు. ఈ స్వేచ్ఛతో పార్టీ కి వచ్చే తిప్పలు అన్ని ఇన్ని కావు.. ఆ క్రమంలో ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి మంచిని మైక్ లో చెప్పండి. మహా సముద్రం లాంటి పార్టీ.. ఏ రాజకీయ పార్టీలో లేని స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ లో ఉంటుంది. సొంత పార్టీ నేతల్నే స్థాయీ బేధం లేకుండా టార్గెట్ చేస్తుంటారు నాయకులు.. మరే పార్టీలో అలా ఉండదు.. తమ పార్టీలో ఉన్న అంతర్గత ప్రజాస్వామ్యం గురించి ఆ పార్టీ నాయకులు కూడా గొప్పగా చెప్పుకుంటారు. అయితే నాయకులకు అంత స్వేచ్ఛ వల్ల అనేకసార్లు మిస్ ఫైర్ అయిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఆ పరిస్థితికి బ్రేక్ వేసేందుకు రెడీ అయ్యారంట తెలంగాణ నూతన ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్. అందులో భాగంగా రాగానే తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటుతో తన మార్క్ చూపించారనే చర్చ జరుగుతోంది. మార్క్ చూపించడమే కాదు అది కంటిన్యూ అవుతుందనే సంకేతాలు కూడా ఇస్తున్నారంట.పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినా, పార్టీ ఇంటర్నల్ విషయాలు బయట మాట్లాడినా చర్యలు తప్పవనే ఇండికేషన్ ఇవ్వకనే ఇచ్చారు నటరాజన్.. పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కులగణ సర్వే చేసింది. ఈ సర్వేని ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ.. తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో ఆ సర్వే నివేదికను తగల పెడుతూ అసభ్యకరంగా మాట్లాడారు. దాంతో ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు లు ఇచ్చింది. దానికి మల్లన్న వివరణ ఇవ్వలేదు. దాంతో పార్టీ చాలా రోజులు తీన్మార్ మల్లన్న పై వేటు వేయడానికి ఆలోచించింది. అయితే మీనాక్షి నటరాజన్ వచ్చిన వెంటనే ఈ ఇష్యూపై రియాక్ట్ అయి.. తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తూ ఇష్టానుసారం వ్యవహరించే నేతలు ఒక్కసారిగా అలెర్ట్



అవుతున్నారంట.మరోవైపు పార్టీ సీనియర్ నేత వీహెచ్ సైతం తన నివాసం లో రాజకీయ పార్టీ లకు అతీతంగా మున్నూరు కాపు సామజికవర్గానికి చెందిన నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో అఖిలపక్ష కమిటీ వేయడంతో పాటు మున్నూరు కాపులకు కాంగ్రెస్‌లో ప్రాధాన్యత తగ్గిందని కామెంట్లు చేశారు. అలాగే కులగణనపై మీటింగులో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు నెగిటివ్‌గా మాట్లాడారు. తమ బలం చూపించుకోడానికి పార్టీ కతీతంగా ఒక సభ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారుబీఆర్ఎస్, బీజేపీ మున్నూరు కాపు నేతలు కూడా పాల్గొన్న ఈ మీటింగులో ఆ వర్గానికి మంత్రి వర్గంలో చోటు దక్కక పోవడంపై విమర్శలు గుప్పించారు. కులగణనలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా పేర్కొన్నారని ఎత్తి చూపించారు. ఆ మీటింగ్ వ్యవహారం తెలుసుకున్న మీనాక్షి నటరాజన్ వీహెచ్‌తో పాటు అందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలపై సీరియస్ అయ్యారంట. పార్టీలో సీనియర్ నాయకులు అలా ఇంట్లో అన్ని పార్టీ ల నేతలతో సమావేశమై.. కులగణలపై , కాంగ్రెస్ పార్టీ లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత గురించి చర్చించడం ఏంటని సీరియస్ అయ్యారంట. దానికి సంబంధించి వి.హనుమంతరావుని గాంధీ భవన్ కి పిలిపించి మందలించారన్న టాక్ వినిపిస్తోంది.అదలా ఉంటే సిఎం రేవంత్ రెడ్డి సైతం మంచి మైక్‌లో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. బహిరంగంగా పార్టీ లైన్ మాట్లాడితే సహించేది లేదని ఆయన ఇచ్చిన ఆ ఇండికేషన్ హాట్ టాపిక్‌గా మారింది. సీఎం అలా చెప్పడం.. మీనాక్షి నటరాజన్ పార్టీ లైన్ దాటొద్దు అని, ఎవరి పని వారు చేయాలని క్లియర్‌గా స్పష్టం చేయడం. దానికి తగ్గట్లే రాగానే తీన్మార్ మల్లన్నపై వేటు పడటంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్ అవుతున్నారంట. సీనియర్ నాయకుడు వీహెచ్ మీటింగ్ పై ఆమె సీరియస్ అవ్వడంతో.. ఇక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే పార్టీలో తమ పప్పులు ఉడకవని నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ కాంగ్రెస్‌కి మంచి రోజులు వచ్చాయని, అందరికీ క్రమశిక్షణ అలవడుతుందని సీనియర్లు ఆనందపడిపోతున్నారు.

# అడ్డగోలుగా ఎర్రమట్టి తవ్వకాలు

వరంగల్, మార్చి 10, ఊరికి చెరువులు ఎంతో ఉపయోగకరమని భావించిన పెద్దల ఆశయాలకు భంగం కలిగించే రీతిలో చెరువులలోని మట్టి, ఎర్రమట్టి, మొరం దందా కొనసాగుతోంది. చెరువులలో మట్టి పూడిక తీయడానికి జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతులు తీసుకొని, మార్గదర్శకాల మేరకు మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని స్థానికంగా ఉన్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పల్లె ప్రజానీకానికి తీరని శాపంగా మారుతుంది.సమాజానికి విఘాతం కలిగించే సందర్భం ఏదైనప్పటికీ, కట్టడి చేయాల్సిన పోలీస్ యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖలు కల్లుండి కబోది లాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో నిత్యం మట్టి, ఎర్ర, మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిరాటకంగా సాగుతుంది.తాజాగా మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్ర చెరువులో మట్టి, ఎర్రమట్టి, మొరం తవ్వకాలను చేపడుతున్నారు. మండలంలోని ధన్వాడ జాధరావు పేట రోడ్డు పనులు చేస్తున్న పీడీఆర్ సంస్థ ఈ చెరువు నుండి మట్టి తరలిస్తోంది. ఉదయం సాయం సంధ్య వేళలో గత నెల రోజుల నుండి ఇష్టారీతిన మట్టి తరలింపు జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు.రహదారుల నిర్మాణానికి ఇరు ప్రక్కల సైడ్ బర్మలను ఏర్పాటు చేయడానికి మట్టి అవసరం ఏర్పడుతుండగా, సదరు కాంట్రాక్టర్లు అందుబాటులో గల అడవుల్లో లేదా చెరువుల్లో మట్టిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల్లోని మట్టిని తవ్వడానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి.చెరువు పరిస్థితుల నేపథ్యంలో పూడిక మట్టి లాగా తీయడానికి మాత్రమే అవకాశాలు ఉండగా, అందుకు విరుద్ధంగా జెసిబి ప్రొక్లైన్ల ద్వారా గోతుల మాదిరిగా తవ్వుతూ, భారీ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు




జరుగుతోంది. చెరువులో మట్టి తీయడానికి మూడు నాలుగు ఫీట్ల లోతుతో సమాంతరంగా మట్టి తవ్వకాలు చేపట్టాలని మార్గదర్శకాలు పేర్కొంటుండగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పంచాయతీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంతో మొరం దందా నిర్వాహకులకు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతోంది.కాంట్రాక్టర్లు మట్టి తవ్వకాలు చేపడితే ప్రభుత్వానికి రాయల్టీ రూపేనా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టనట్లుగా అడ్డు అదుపు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కాంట్రాక్టర్లు సైతం మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజా అవసరాలకు భిన్నంగా కొనసాగుతున్న కార్యకలాపాలను అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ మిన్నకుండి పోతుందా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.చెరువులలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడం వల్ల వర్షాకాలంలోని నీరు గుంతలలో నిలువ ఉండి, చెరువు కింది ఆయకట్టుకు ప్రయోజనం లేకుండా పోతుందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము మత్తడి ద్వారా నీటి సరఫరా కావాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చెరువులలో ఏర్పడిన నూతుల మాదిరిగా తలపిస్తున్న గోతుల వల్ల రాబోయే రోజుల్లో నీటి నిల్వలు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.నీటి గుంతలలో పడి చిన్నారులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన జాలర్లు, పశువులు ప్రమాదాలు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలు చెరువులలో మట్టి, ఎర్ర మట్టి, మొరం దందాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులలో మట్టి తవ్వకాల వల్ల ముమ్ముందు ప్రమాదాలు సంభవించకుండా, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించాలని, అందుకు అనుగుణంగా నిరంతరం సదరు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.


# ప్రణయ్ హత్య కేసు లో వెలువడిన తుది తీర్పు

## ఏ2కు ఉరిశిక్ష

## మిగతా నిందితులకు జీవిత ఖైదు

మిర్యాలగూడ మార్చి 10,దేశంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ కులాంతర పరువు హత్య కేసులో నల్గొండ రెండొవ సెషన్స్ స్పెషల్ కోర్టు సంచలనం తుది తీర్పు వెలువరించింది.నిందితుల్లో ఏ1 మారుతీరావు 2020 ఏమార్చిలో ఆత్మహత్యకు పాల్పడగా, గుజరాత్ మాజీ హోమ్ మంత్రి హత్య కేసులో విచారణ ఖైదీ గా ఉన్న ఏ2 సుభాష్ శర్మ(ప్రణయ్ ని హత్య చేసిన వ్యక్తి)కు ఊరిశిక్ష, మిగిలిన ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధించింది.అయితే నిందితులు తీర్పు పై హైకోర్టు ను ఆశ్రయించే వెసులుబాటు ఉంది. తన కుమార్తె కులాంతర వివాహం చేసుకుందన్న నెపంతో తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్తో 2018 సెప్టెంబరు 14వ తేదీన ప్రణయ్ను హత్యచేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12న చార్జిషీట్ దాఖలు చేయగా ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్స్ కోర్టు విచారణ మొదలుపెట్టింది.సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగింది. పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్సతోపాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈ నెల 10వ తేదీకి రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఎ1 తిరునగరు మారుతీరావు, ఎ2 బీహార్కు చెందిన సుభాష్ శర్మ, ఎ3 అజ్గర్‌అలీ, ఎ4 అబ్దుల్బారీ, ఎ5 ఎం.ఏ కరీం, ఎ6 తిరునగరు శ్రవణ్కుమార్, ఎ7 శివ, ఎ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో నిందితులుగా పేర్కొన్నారు. తీర్పు నేపథ్యంలో భారీగా పోలీసులు మొహరించారు. ఈ హత్య కేసులో ఉన్న ముద్దాయి మాజీ హోమ్ మంత్రి హత్య కేసులో కూడా ఉండడంతో హై అలర్ట్ తో నిందితునికి పోలీసులు భద్రత కల్పించారు.





# బీసీలు రాజకాయాల్లో రాణించాలి

వేములవాడ,వేములవాడ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లటాడారు.రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేసిన సర్వే తరువాత జరిగిన శాసనసభ్యుల ద్వారా ఎంపిక అయ్యే శాసన మండలి అభ్యర్థులను బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకం. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ, బీసీ బీఆర్ఎస్ ఒక బీసీ, సిపిఐ కి కేటాయించిన సీటు కూడా బీసీకి కేటాయించండి. ఈ ఐదు స్థానాలు కూడా పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీకి ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా స్వాగతిస్తున్ననని అన్నారు.అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇదే ఉత్సాహాన్ని ,ప్రోత్సాహాన్ని తీసుకుని రాబోయే కాలంలో 42 శాతం రిజర్వేషన్ల తో పాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ అంశాల్లో ఎదగాలని కోరుతున్న. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులకు ధన్యవాదాలని అన్నారు.ఈరోజు పెద విద్యార్థులు చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లు చదువుకునే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో 55 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం సంక్షన్ చేయడం దేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయం. ఒక విద్యార్థి నాయకుడిగా బలహీన శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.చాలా చారిత్రక నిర్ణయం. 11 వేల కోట్లు 55 నియోజకవర్గాల్లో ఈ యంగ్ ఇండియా స్కూల్లో ఏర్పాటు చేయనున్నారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమల ఏర్పాటు బలహీన వర్గాలు ఉపయోగించుకుని ,బీసీ సబ్ ప్లాన్ భవిష్యత్తులో బీసీలు రాజకీయంగా ఉపయోగించుకోవాలి. శాసనమండలి అభ్యర్థులుగా ఎంపికైన ఐదుగురు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలందరికి హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్ లో బీసీ లు రాజకీయాల్లో రాణించాలని అన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి బాలిక అనుమానాస్పద మృతి

అదిలాబాద్,ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలిక అనుమానస్పదంగా మృతి చెందింది. కూతురు మృతి పట్ల

అనుమానాలు ఉన్నాయని ఆందోళన చేస్తున్న తల్లితండ్రులను, బాలిక మృతదేహాన్ని బోధ్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. గత 15 నెలల్లో గురుకులాల్లో 83 విద్యార్థులు మృతి చెందారు.

# హోలి నుంచి అమరావతి పనులు...

అమరావతి, మార్చి 10,అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

2029 కోసం ప్రణాళిక...

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

# పోసాని స్టేషన్ టూర్...



కడప, మార్చి 10, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ మీద తీవ్ర అభ్యంతర పదజాలంతో విమర్శలు గుప్పించిన పోసాని కృష్ణమురళీ.. పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక కేసులో అరెస్టై రిమాండా ముగిసిన వెంటనే.. మరో కేసులో అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. ఒక కేసులో బయటకు వచ్చే లోగానే.. అటునుంచి అటే మరో కేసులో విచారణ పేరుతో పోలీసులు పట్టుకుపోతున్నారు. ప్రశాంతంగా సినిమా పరిశ్రమలో ఉన్న పోసాని.. తన నోటికి పని చెప్పడంతో ఇప్పుడీ పరిస్థితి కొని తెచ్చు?కున్నారు అంటున్నారు.. ఆయన సన్నిహితులు. ఇన్నాళ్లికి కానీ, అసలు రాజకీయాలు అంటే ఎలా ఉంటాయి, వాటి ప్రభావం ఏ తీరుగా ఉంటాయో తెలిసొచ్చేలా చేస్తున్నారు. కాగా.. ఈ మధ్య కడపలోని మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయినా.. ఆయన కోర్టులు, స్టేషన్ల చుట్టూనే తిరిగుతున్నారు. అందుకు కారణమేంటి. ఎన్నాళు పోసాని కేసుల ఊబి నుంచి బయటపడే అవకాశాలు లేవు అనే చర్య రాష్ట్రంలో తీవ్రంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పోసానిపై రాష్ట్రంలో నమోదైన వివిధ కేసులు.. పోసాని బయటకు రాకపోవడాని కారణాల్ని తెలుసుకుందాం.ఆలోచనకు తోచిందే మాట, నోటికి వచ్చిందే విమర్శ అన్నట్లు వైసీపీ హయాంలో ప్రెస్మీట్లల్లో తీవ్రమైన అభ్యంతర, వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన పోసాని కృష్ణమురళీపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. వీటిలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం వంటి కారణాలతో నమోదైన కేసులే అధికం. ఏఏ జిల్లాల్లో కేసులు నమోదు చేశారు అంటే..కడప జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లల్లో పోసాని కృష్ణ మురళీపై పోలీసు కేసు నమోదైంది. పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీసీ సెల్, ఎస్సీ సెల్ నేతలు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. పోసాని పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు పోలీస్ స్టేషన్‌లోనూ ఇలాంటి కేసే నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇలాగే.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పోలీస్ స్టేషన్లో, కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో, అనంతపురం జిల్లాలో ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 50కి పైగా పోలీసు కేసులు నమోదైయ్యాయి. ఇవ్వన్నీ.. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మాటలపైనే నమోదైయ్యాయి.పోసానిపై నమోదైన కేసుల్లో చాలా వరకు భారతీయ న్యాయ స్మృతి (ఃఔ) 2023 లోని వివిధ సెక్షన్లు కింద కేసులు పెట్టారు. వాటిలో.. వ్యక్తిగత అవమానం చేయడం(సెక్షన్ 323), ఇతరుల గౌరవాన్ని హననం చేయడం లేదా తప్పుడు ఆరోపణలు చేయడం(సెక్షన్ 499), ఉద్దేశపూర్వకంగా అవమానించడం ద్వారా శాంతి భంగం చేయడానికి ప్రేరేపించడం(సెక్షన్ 504), ఇతరులను బెదిరించడం లేదా హాని చేయాలని బెదిరించడం( సెక్షన్ 506), గోప్యంగా లేదా గుర్తు తెలియని విధంగా బెదిరింపులు పంపించడం(సెక్షన్ 507), మహిళల వినయం అవమానపరిచే చర్యలు(సెక్షన్ 509) వంటి సెక్షన్లను జోడించారు.సినీ నటుడు, వైఎస్ఆర్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళీపై ఏపీలోని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తొలిసారిగా 2025 ఫిబ్రవరి 24న అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పోసానిని అరెస్టు చేసిన పోలీసులు.. రైల్వే కోడూరులో విచారించి, అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచగా.. 14 రోజుల రిమాండ్ విధించడంతో.. రాజం పేట సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసు కేసులు నమోదవుతూనే ఉన్నాయి.పోసానికి అన్నమయ్య జిల్లాలోని ఓబులాపురంలో నమోదైన కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. కానీ.. రాష్ట్రంలోని మిగతా కేసుల్లో ఆయపై నమోదైన కేసుల కారణంగా.. ఇంకా విడుదల సాధ్యం కాలేదు. తాజాగా.. పోసాని కృష్ణ మురళీపై విజయవాడలోని ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా.. కర్నూలు జిల్లా జైలు నుంచి పీడీ వారెంట్ పై విజయవాడకు తీసుకువచ్చారు.. భవానీ పురం పోలీసలు?. వైద్య పరీక్షల అనంతరం విజయవాడలోని సీఎంఎం కోర్టులో హాజరుపర్చగా.. ఈ నెల 20 వరకు పోసాని రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సహా మంత్రులు, వారి కుటుంభ సభ్యులు, వారింట్లో వాళ్లను, మీడియా సంస్థలపై ఇష్టానుసారం.. అసభ్యకర పదజాలంతో దూషించారని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ.. జనసేన నేత శంకర్ ఫిర్యాదుతో విజయవాడలోని భవానీపురం పోలీసులు పోసానిని అరెస్టు చేశారు.తనపై అక్రమ కేసులు పెట్టారంటూ ఆరోపిస్తున్న పోసాని కృష్ణ మురళి.. ఒకే విధమైన కేసులు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెట్టి.. తనను ఇష్టానుసారం తిప్పుతున్నారంటూ పోసాని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గుండె జబ్బు ఉందని, పక్షవాతం లాంటి రుగ్మతలు వేధిస్తున్నాయని కోర్టులో న్యాయమూర్తి ముందు పోసాని వివరించారు. అలా.. ఒక చోట నుంచి మరోచోటకు పోసాని కృష్ణ మురళీ జైళ్లు తిరుగుతూనే ఉన్నారు. ఈ కేసులు ఎప్పుడు ముగుస్తాయి, ఎన్నటికి బయటపడతాడు అన్నది మాత్రం.. ఇంకా సస్పెన్స్ గానే ఉంది.

# ఇంట గెలవని... జగన్..రచ్చ గెలుస్తాడా

విజయవాడ, మార్చి 10, ఇంట గెలచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఇంట గెలవలేకపోతున్నారు. ఆయన కుటుంబసభ్యులే దూరమయ్యారు. రాజకీయాల్లో జగన్ కు ఇది చాలా ఇబ్బంది కరమైన పరిణామం. ఎందుకంటే .. కుటుంబ సభ్యుల మద్దతు లేని జగన్ ఇక జనం సపోర్టు ఎలా పొందుతారన్న ప్రశ్నకు వారి వద్ద నుంచి సమాధానం బహుశా రాకపోవచ్చు. 2019 ఎన్నికలకు ముందు వరకూ ఒక్కటిగా ఉండే



వైఎస్ కుటుంబం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విడిపోయారు. కారణాలు బయటకు ఏవైనా చెప్పొచ్చు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవచ్చు. కానీ సామాన్య ప్రజలకు మాత్రం వైఎస్ కుటుంబంలోని విభేదాలే బయటకు కనిపిస్తాయి. గత ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమికి ఇది కూడా కారణమని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని తాను రాజకీయంగా ఎదిగి ఉండవచ్చు. కానీ 2014కు ముందు నుంచే జగన్ కు తల్లి విజయమ్మ, సోదరి వైఎస్ షర్మిల మద్దతు రాజకీయంగా పుష్కలంగా లభించేది. ఇద్దరూ అలుపెరగకుండా జగన్ విజయం కోసం పనిచేశారు.షర్మిల అయితే జగన్ జైలులో ఉన్న సమయంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి సోదరుడికి అండగా నిలిచారు. విజయమ్మ కూడా రేయింబవళ్లూ జగన్ ను గెలిపించాలంటూ ఊరూ వాడ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రాగలిగారు. వంద శాతం వీరి వల్లనే కాకపోయినా ముప్ఫయి శాతం మాత్రం వైసీపీ విజయంలో వీరిద్దరి పాత్ర ఉందన్నది ఎవరూ కాదనలేరు అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి జగన్ కు అంతా దూరమయ్యారు. తల్లి విజయమ్మ కూడా కుమారుడికి మద్దతుగా నిలవడం లేదు. అప్పుడప్పుడూ ఇడుపులపాయకు వచ్చినప్పుడు మినహా జగన్ ను ఆమె కలవడం లేదు. జగన్ వెళ్లి ఆమెను కలసి మాట్లాడింది. దీంతో పాటు ఆస్తుల తగాదాలు ఇప్పుడు మరింత దూరాన్నిపెంచాయి. న్యాయస్థానాలను ఆశ్రయిస్తుండంతో కుటుంబ సభ్యుల రచ్చ రాజకీయంగా జగన్ కే ఎక్కువ నష్టం చేకూరుస్తుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. వైఎస్ షర్మిలకు పోయేదేమీ లేదు. ఆమె అధికారంలోకి వస్తానని ఊహించుకోవడం లేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చే అవకాశం లేదు. దీంతో ఏదైనా నష్టం జరిగితే అది జగన్ కే జరుగుతుంది. ప్రతి కుటుంబంలో రక్త సంబంధీకుల మధ్య వైరుధ్యాలు,ఆస్తి తగాదాలున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం వాటికి దూరంగా ఉండాలి. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు జనం వాటిని గమనిస్తారు. సొంత తల్లిని, చెల్లిని జగన్ మోసం చేస్తే ఇక జనాన్ని ఎందుకు మోసం చేయరంటూ గత ఎన్నికల నుంచి టీడీపీ, జనసేన నేతలు పెద్దయెత్తు చేసిన విమర్శలు జనంలోకి బాగా చొచ్చుకు వెళ్లాయి. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు. దీనికితోడు వైఎస్ వివేకాహత్య కూడా జగన్ గెలుపుకు ఆటంకంగా మారింది. ఇటు కుటుంబంలో ఎవరి మద్దతు లేకపోవడంతో పాటు పైగా విమర్శలు కూడా వారి నుంచి జోరుగా వస్తుండటం జగన్ కు రాజకీయంగా ఇబ్బందులే తప్ప భవిష్యత్ లోనూ ఇవి ఏమాత్రం సరికాదన్న కామెంట్స్ వైసీపీ నేతలే అంటుండటం విశేషం.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అళ్లగడ్డ,ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు సమాచారం తెలియగానే ఆలాగడ్డ డీఎస్పి ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని అసుపత్రికి తరలించినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.


# శ్రీశైలానికి భూగర్భ మార్గం

కర్నూలు మార్చి 10, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రధాన మార్గాల్లో హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుంటారు. అయితే, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది. అయితే, ఈ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఉండటంతో 30 అడుగుల ఎత్తులో 62.5 కిలో మీటర్లు మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.అమ్రాబాద్ టైగర్ రిజర్వు పారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులతోపాటు ఎన్టీసీఏ (జాతీయ పులుల సంరక్షణ మండలి) అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపోకలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రాణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గంమధ్యలో ఎక్కడా ర్యాంపులు ఉండొద్దని స్పష్టం చేసింది.అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మారడంతో హైదరాబాద్ ? శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భమార్గంపై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమతుల సమస్య ఉండదు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనపై కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం రూ. 7వేల కోట్లు. అదే భూగర్భ మార్గమైతే కిలో మీటర్ కు రూ.200 కోట్ల చొప్పున రూ.10వేల కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రహదారి అనేక మలుపులతో ఉంది. భూగర్భమార్గం ద్వారా అయితే నేరుగా ఉంటుంది. అయితే, భూగర్భ మార్గంపై అధ్యయనం చేసిన తరువాత హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# తండ్రా బాటలోనే మెచ్యూర్డ్..

### రాటు దేలుతున్న లోకేష్

గుంటూరు, మార్చి 10, నారా లోకేశ్.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కరలేని నేత. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చాడు. అయితే ఇంగ్లిష్ మీడియం చదువులు, రాజకీయ అనుభం లేకపోవడంతో మొన్నటి వరకు ఇబ్బంది పడ్డారు. కానీ, ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. మెచ్యూర్డ్ రాజకీయాలు చేస్తున్నారు.టీపీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు రాజకీయ వారసుడు నారా లోకేశ్ తండ్రి విజనరీ. భవిష్యత్‌ను అంచనా వేసి పనులు చేయగల నేర్పరి. అయితే ఆయన వారసుడిగా వచ్చిన లోకేష్ తండ్రి వ్యూహాలను అందుకోగలరా అన్న డౌట్లు చాలా మందిలో ఉన్నాయి. టీడీపీలోనూ ఈ విషయంలో అనుమానాలు ఉన్నాయి. అయితే.. అందతా గతం అంటున్నారు లోకేశ్‌ను దగ్గరి నుంచి గమనిస్తున్నవారు. లోకేశ్ ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. గడిచిన ఐదేళు విపక్షంలో ఉన్న సమయంలో లోకేష్ తనలోని నాయకత్వ ప్రతిభకు పదును పెట్టారు. యువగళంపేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర లోకేశ్‌తోపాటు పార్టీకి మంచి మైలేజీ తెచ్చింది. ఇప్పుడు టీడీపీ వ్యవహారాలను మొత్తం తానే చూసుకుంటున్నాడు. అదే సమయంలో మిత్రపక్షం జనసేనతో బంధం మరింత బలోపతం చేస్తున్నారు. జన సేనాని పవన్ కళ్యాణ్‌ను పవనన్న అని పిలుస్తూ మెచ్యూర్డ్‌గా పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకుండా పవన్‌ను కలుపుకుపోతున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అని సెటైర్లు వేశారు. దానిపైనా లోకేశ్ రియాక్ట్ అయ్యారు. పవన్ జోలికి వస్తే కబడ్దార్ అని వైసీపీ అధినేతకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పవన్ సత్తా ఏమిటో ఆయన స్థాయి ఏమిటో లోకేశ్ వివరించిన తీరు జనసైనికులను సైతం ఆకట్టుకుంది. మరో అంశంలో కూడా లోకేశ్ జన సేనానిని మనసారా అభినందించారు.ఇక జనసేన తరపున ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి వచ్చిన నాగబాబుతరఫున లోకేశ్ కూడా వచ్చారు. నాగబాబుతో కలిసి అడుగులు వేశారు. ఆయన నామినేషన్ దాఖలుచేసినంతసేపు ఆయన వెంటే ఉన్నారు. నాగబాబుతో కరచాలనం చేసి స్వాగతం పలికారు. ఇవన్నీ లోకేష్ పొలిటికల్ మెచ్యూరిటీకి నిదర్శనం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇక పవన్‌ను? నారా లోకేశ్ పవనన్నా అని వేదికల మీద సంబోధించడం, అల్లుకుపోవడం మిత్రపక్షానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది.నారా చంద్రబాబు నాయకుడు ప్రతీ విషయాన్ని దూరదృష్టితో ఆలోచిస్తారు. ఇప్పుడు లోకేశ్ కూడా తండ్రి బాటలోనే అడుగులు వేస్తున్నారు. మిత్రుల మనసులు ఆకట్టుకుంటున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో టీడీపీ పెద్ద పార్టీ. జనసేన, బీజేపీ అవసరం లేకుండానే ప్రభుత్వం నడపగలదు. కానీ,లోకేశ్ అలా వ్యవహారించడం లేదు. మిత్రపక్షాలకు సముచిత గౌరవం ఇస్తున్నారు. మిత్ర ధర్మం పాటిస్తున్నారు. మిత్రులను దూరం చేసుకోవాలని టీడీపీ అనుకోవడం లేదు. మిత్రులను పల్లెత్తు మాట కూడా పడనివ్వడం లేదు. వారికి దెబ్బ తగిలితే తనకు తగిలినట్టు భావిస్తున్నారు. అందుకే పవన్, లోకేశ్ వ్యూహాలు అదుర్స్ అంటున్నారు టీడీపీ, జనసేన శ్రేణులు.



# డయాబెటిస్ పేషెంట్లకు గుడ్ న్యూస్: ఇకపై చౌక ధరకే ఆ షుగర్ టాబ్లెట్..!!




న్యూఢిల్లీ: దేశంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు శుభవార్త! ప్రాణాంతక డయాబెటిస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే ఎంపాగ్లిఫ్లోజిన్ ఔషధం త్వరలోనే సామాన్యులకు అందుబాటులోకి రానుంది. అంతర్జాతీయంగా పేటెంట్ గడువు ముగియడంతో, దేశీయ ఔషధ దిగ్గజాలు ఈ మందును తక్కువ ధరకే ఉత్పత్తి చేసి విక్రయించేందుకు సిద్ధమయ్యాయి. తద్వారా డయాబెటిస్ చికిత్స ఖర్చులు భారీగా తగ్గనున్నాయి.ప్రముఖ బహుళజాతి సంస్థ బోహ్రింగర్ ఇంగెల్‌హైమ్ యొక్క ఎంపాగ్లిఫ్లోజిన్ పేటెంట్ మార్చి 11తో ముగుస్తుంది.దీంతో మ్యాన్‌కైండ్ ఫార్మా, టొరెంట్, ఆల్కెమ్, డాక్టర్ రెడ్డీస్, లుపిన్ వంటి అగ్రగామి భారతీయ ఫార్మా కంపెనీలు జెనరిక్ ఎంపాగ్లిఫ్లోజిన్‌ను విడుదల చేయడానికి పోటీ పడుతున్నాయి.దేశంలోనే నాల్గవ అతిపెద్ద ఫార్మా సంస్థ అయిన మ్యాన్‌కైండ్ ఫార్మా సంచలన ప్రకటన చేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 60 పలుకుతున్న ఒక్కో ఎంపాగ్లిఫ్లోజిన్ టాబ్లెట్‌ను కేవలం రూ. 6 కే అందించనున్నట్లు తెలిపింది. మిగిలిన జెనరిక్ కంపెనీలు కూడా రూ. 9 నుండి రూ. 14 మధ్య ధరల్లో మందులను విక్రయించే అవకాశం ఉంది. ఈ చౌక ధరల కారణంగా దాదాపు రూ. 20,000 కోట్ల విలువైన డయాబెటిస్ ఔషధ మార్కెట్‌లో పెను మార్పులు చోటుచేసుకోనున్నాయి.గతేడాది ఈ మార్కెట్ 43 శాతం వృద్ధితో రూ.14,000 కోట్ల నుండి రూ.20,000 కోట్లకు చేరుకుంది.ఈ సందర్భంగా మ్యాన్‌కైండ్ ఫార్మా అధికారి ఒకరు మాట్లాడుతూ, "అమెరికా వంటి కఠిన నిబంధనలు కలిగిన దేశాల సంస్థలచే ధృవీకరించబడిన ముడి సరుకులతో..నాణ్యమైన మందులను తక్కువ ధరకే అందించాలన్నదే మా లక్ష్యం. సొంతంగా ఉత్పత్తి చేయడం ద్వారా ఖర్చులను తగ్గించుకోగలుగుతున్నాము. పంపిణీ, మార్కెట్ వాటాను పెంచుకునేందుకు రెండు వేర్వేరు బ్రాండ్లతో విక్రయాలు జరుపుతాము" అని అన్నారు.ఎంపాగ్లిఫ్లోజిన్ మెడిసిన్ డయాబెటిస్‌తో పాటు గుండె సంబంధిత సమస్యలు, మూత్రపిండాల వ్యాధులను నివారించడంలో కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది.అధిక ధర కారణంగా ఈ మందు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. ఇప్పుడు జెనరిక్ రూపంలో తక్కువ ధరకే లభించనుండటంతో కోట్లాది మంది డయాబెటిస్ రోగులకు ఊరట లభించనుంది. ముఖ్యంగా భారతదేశం వంటి దేశాల్లో డయాబెటిస్ రోగుల సంఖ్య 10 కోట్లు దాటిన నేపథ్యంలో ఈ పరిణామం ఎంతో కీలకం కానుంది.ప్రస్తుతం టైప్-2 డయాబెటిస్‌కు మెట్‌ఫార్మిన్ మొదటి ప్రాధాన్య చికిత్సగా కొనసాగుతుండగా, వ్యాధి తీవ్రతను బట్టి సల్ఫోనిలురియాస్, ఇన్హిబిటర్స్, ఇన్హిబిటర్స్ వంటి మందులను వైద్యులు సూచిస్తున్నారు. సెమాగ్లుటైడ్, టిర్జెపాటైడ్ వంటి అత్యాధునిక మందులు సైతం అందుబాటులోకి వచ్చినా, ఎంపాగ్లిఫ్లోజిన్ వంటి చౌకైన జెనరిక్ మందులు పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారనున్నాయి. పరిమిత వైద్య బీమా సౌకర్యం ఉన్న మన దేశంలో, సొంత డబ్బులతో వైద్యం చేయించుకునే వారికి ఈ చౌక మందులు ఆర్థిక భారం తగ్గిస్తాయి.

# ఒత్తైన జుట్టు కావాలా ? హెయిర్ ఫాల్ కి చెక్ పెట్టాలా ?.. అయితే ఈ టిప్స్ మీకే !

మారుతున్న కాలానుగుణంగా వాతావరణం కూడా మారుతోంది. దీంతో ఈరోజుల్లో ఎక్కువగా ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ప్రాబ్లం జుట్టు రాలడం. హెయిర్ ఫాల్ సమస్యకి చెక్ పెట్టడానికి మన జుట్టు ఆరోగ్యంగా, అందంగా కనిపించేలా ఉండడానికి హెయిర్ కేర్ పాటించడం చాలా ముఖ్యం. ఈ క్రమంలోనే జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మనకు అందుబాటులో ఉండే వస్తువుల తోనే.. నిపుణులు కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు.అంతే కాకుండా జుట్టు రాలే సమస్యకు పెద్దగా డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా.. ఆహారపు అలవాట్లతో కూడా చెక్ పెట్టడానికి కొన్ని టిప్స్ సూచిస్తున్నారు. ఆహారంలో క్రమం తప్పకుండా ఈ ఫ్రూట్స్ తింటే జుట్టు రాలడం , బట్టతల సమస్యను అధిగమించవచ్చు అని చెబుతున్నారు. అవేంటో మీకోసం ప్రత్యేకంగా...ఆపిల్..రోజుకు ఒక ఆపిల్ తింటే వైద్యుడిని దూరంగా ఉండవచ్చు అనే మాట అందరికీ తెలిసిందే. ఆపిల్ తినడం వల్ల వచ్చే జుట్టు మరింత బలంగా మారుతుందని.. హెయిర్ ఫాల్ తగ్గుతుందని అంటున్నారు.బొప్పాయి..జుట్టు పెరుగుదలకు ముఖ్యమైన కొల్లాజెన్ బొప్పాయిలో పుష్కలంగా లభిస్తుంది. అలానే బొప్పాయిలో ఉండే అమైనో ఆమ్లాలు , విటమిన్ సి జుట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయని సూచిస్తున్నారు.జామ..విటమిన్ సి ఎక్కువగా ఉండే జామ పండ్లు తినడం వల్ల జుట్టు బలంగా పెరుగుతుంది. అంతే కాకుండా ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో, కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఇది చాలాముఖ్య పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు.నారింజ..నారింజలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అంతే కాకుండా జుట్టు రాలే సమస్యను తగ్గిస్తాయని అంటున్నారు. విటమిన్ బి12, విటమిన్ ఇ కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని అంటున్నారు.కివీ..కివీలో విటమిన్ సి, ఎ, కె, ఇ, లుటిన్, యాంటీ ఆక్సిడెంట్లు, జింక్, మెగ్నీషియం , భాస్వరం రక్త ప్రసరణను మెరుగుపరిచి జుట్టును బలంగా, మందంగా, అందంగా మారుస్తాయి.అంతే కాకుండా మనకు అందుబాటులో ఉండే వస్తువుల తోనే.. నిపుణులు కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. రక్త ప్రసరణను పెంచడానికి, జుట్టు కుదుళ్లకు పోషణ అందించడానికి, కొబ్బరి నూనెతో వారానికి ఒకసారి తలకు మసాజ్ చేయడం ముఖ్యమని సూచిస్తున్నారు. వేసవి కాలంలో జోజోబా ఆయిల్, చలికాలంలో ఆలివ్ ఆయిల్ జుట్టుకు అనుకూలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇలా చేస్తే జుట్టు రాలే సమస్య తగ్గుతుందని వివరిస్తున్నారు.



# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు.. మీ గుండెకు ఢోకా లేదు!



పిస్తా పప్పులు.. చూడటానికి చిన్నగా, ముట్టుకుంటే గట్టిగా ఉన్నా, వీటిలో బోలెడన్ని పోషకాలు దాగు న్నాయి. ఇవి రుచిగా ఉండటమే కాదు, మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పిస్తాలో ఉన్నాయి రోజూ గుప్పెడు పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..పోషకాల గని:పిస్తా పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కండరాల నిర్మాణానికి, శరీర ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. పిస్తా పప్పుల్లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది. ఈ పప్పులో ఇవి దండిగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడే మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్ శాచురేటెడ్ కొవ్వులు పిస్తాలో ఉంటాయి .విటమిన్ బి6, థయామిన్, విటమిన్ ఇ వంటి విటమిన్లు పిస్తాలో లభిస్తాయి. ఇవి శరీరం లోని వివిధ అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్ వంటి ఖనిజాలు పిస్తాలో ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హానిని తగ్గించే యాంటీఆక్సిడెంట్లు పిస్తాలో పుష్కలంగా ఉంటాయి.గుండెకు మేలు:పిస్తా పప్పులు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పుల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. పిస్తాలోని యాంటీఆక్సిడెంట్లు కూడా మధుమేహం వల్ల కలిగే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.బరువు తగ్గడానికి సహాయం:పిస్తా పప్పుల్లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలిగి, ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. తద్వారా తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. పిస్తా పప్పుల్లో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిశుక్లం, వయసు సంబంధిత మచ్చల క్షీణత వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి . పిస్తాలోని విటమిన్ ఇ, ఫోలేట్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి.చర్మ సౌందర్యం:పిస్తా పప్పుల్లోని విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మంపై ముడతలు, మచ్చలను తగ్గించి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. పిస్తా పప్పుల్లోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.పిస్తా పప్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వీటిని మితంగా తీసుకోవడం మంచిది. ఎందుకంటే వీటిలో కేలరీలు కూడా ఎక్కువే ఉంటాయి. రోజుకు గుప్పెడు (సుమారు 30 గ్రాములు) పిస్తా పప్పులు తింటే సరిపోతుంది.

# వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!

మన పూర్వీకులతో పోల్చుకుంటే మనం చాలా త్వరగా వృద్ధాప్యం బారిన పడుతున్నాం. శారీరకంగా కూడా బలహీనులుగా ఉంటున్నాం. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలతో ఇబ్బంది పడుతున్నాం. మనం వృద్ధాప్యం త్వరగా రాకుండా ఉండాలంటే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేయడానికి కొన్ని రకాల ఆహారాలు ఉపయోగపడతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. వాటి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వృద్ధాప్యాన్ని నివారించే గ్రీన్ టీ శారీరకంగా ఆరోగ్యంగా ఉండడంలో ఆహారం పాత్ర ఎంతో ఉంటుంది. రోజు మనం తీసుకోవలసిన యాంటీ ఏజింగ్ ఆహారాలను తీసుకుంటే అకాల వృద్ధాప్యాన్ని నివారించవచ్చు. అలాంటి వాటిల్లో మనం తీసుకోవలసినది గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీ లో పాలీ ఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలోనూ, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఎంతగానో సహాయపడతాయి. కాబట్టి గ్రీన్ టీ ని తాగడం మంచిది. "కొండలా కొలెస్ట్రాల్ పెరిగిపోతుందా?.. కరిగిపోవాలంటే ఆహారంలో దీన్ని తగ్గించండి!" కొల్లాజిన్ ఉత్పత్తిని పెంచి ఆరోగ్యకరంగా చర్మం సాల్మన్ వంటి కొవ్వు చేపలు ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్, సెలీనియం తదితర అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజిన్ ఉత్పత్తిని పెంచి ఆరోగ్యకరంగా చర్మం ఉండేలా



చేస్తాయి. ఫలితంగా చర్మం వృద్ధాప్యం బారిన పడకుండా ఎక్కువ కాలం ఉంటుంది. ఇక ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్లు కూడా చర్మాన్ని సూర్య కాంతి హాని నుండి కాపాడడంలో ముందుంటాయి. నిదానంగా చర్మ వృద్ధాప్య ప్రక్రియ చర్మ వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేస్తాయి. ఇక అవిసె గింజలలోనూ, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్, ఆల్ఫా లినోలెనిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన చర్మాన్ని కాపాడడానికి ఎంతగానో సహాయపడతాయి. వీటిని యూజ్ చేయడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. ఇక దాని వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. చర్మాన్ని కాపాడి వృద్ధాప్యం తగ్గించే ఆహారం ఇవి మన చర్మం మరమత్తు చేయడానికి ఎంతగానో సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యకాంతి హాని నుండి కాపాడుతాయి. ఇక పాలకూరలో బోలెడు పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. వారానికి రెండు మూడుసార్లు పాలకూర తింటే చర్మం అందంగా మెరిసిపోతుంది.

# నేల మీద కూర్చొని భోజనం చేస్తున్నారా? అయితే ఇది మీ కోసమే!

భారతీయ సంస్కృతిలో నేల మీద కూర్చొని భోజనం చేయడం అనేది ఒక పురాతన సంప్రదాయం. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆధునిక జీవనశైలిలో కుర్చీలు, డైనింగ్ టేబుల్స్ వచ్చాక చాలామంది నేల మీద కూర్చోవడం తగ్గించేశారు. కానీ, నేల మీద కూర్చొని భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.జీర్ణక్రియ మెరుగుపడుతుంది: నేల మీద కూర్చొని భోజనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మనం కింద కూర్చున్నప్పుడు, సహజంగానే కొద్దిగా ముందుకు వంగి ఉంటాం. ఈ భంగిమ కడుపులోని కండరాలను సక్రియం చేస్తుంది, తద్వారా ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ముందుకు వంగి, వెనక్కి వాలి భోజనం చేయడం వల్ల కడుపులో ఆమ్లాలు ఉత్పత్తి అయ్యి, ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.శరీర భంగిమను మెరుగుపరుస్తుంది: నేల మీద కూర్చోవడం అనేది ఒక రకమైన యోగాసనం లాంటిది. దీనిని సుఖాసనం లేదా అర్ధ పద్మాసనం అని కూడా అంటారు. ఈ ఆసనాలు శరీరానికి సరైన భంగిమను ఇవ్వడంలో సహాయపడతాయి. వెన్నెముకను నిటారుగా ఉంచడం, భుజాలను వెడల్పుగా ఉంచడం, నడుము నొప్పిని తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి.రక్తప్రసరణ మెరుగుపడుతుంది: నేల మీద కూర్చొని ఉన్నప్పుడు కాళ్లు మడిచి ఉండటం వల్ల, గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. గుండె నుండి రక్తం శరీరంలోని అన్ని భాగాలకు సులభంగా చేరుతుంది. దీనివల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.బరువు తగ్గడానికి సహాయపడుతుంది: నేల మీద కూర్చొని భోజనం చేయడం వల్ల తక్కువ ఆహారం తీసుకుంటామని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎందుకంటే, కింద కూర్చున్నప్పుడు మెదడుకు త్వరగా సంకేతాలు అందుతాయి, దానివల్ల పొట్ట నిండిన భావన కలిగి తక్కువ తింటాము. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.మానసిక ప్రశాంతత: నేల మీద కూర్చొని భోజనం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇది ఒక ధ్యానం లాంటి ప్రక్రియ. భోజనం మీద దృష్టి పెట్టడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుంది.



# సినిమా



## షో స్టాపర్ సితార ఘట్టమనేని స్టన్నింగ్ లుక్



ఫ్రేమ్‌లో ఎందరు ఉన్నా సితార ఘట్టమనేని షో స్టాపర్ అనడంలో సందేహం లేదు. మహేష్ – నమ్రత దంపతుల ఏకైక గారాలపట్టీ సితార అల్ట్రా స్టైలిష్ లుక్స్ వెబ్‌లో నిరంతరం హాట్ టాపిక్. తాజాగా నమ్రత షేర్ చేసిన ఫోటోషూట్ నుంచి ప్రిన్సెస్ సితార స్మైలీ లుక్ అభిమానుల్లోకి దూసుకెళుతోంది. నిర్మాత మహేష్ రెడ్డి కుమారుడు నితీష్ రెడ్డి – కీర్తి వివాహం అబుదాబిలో జరిగింది. ఈ పెళ్లికి పెద్ద సంఖ్యలో టాలీవుడ్ తారలు హాజరయ్యారు. నమ్రతా శిరోద్కర్ ఈ వివాహ వేడుకల నుండి ఆకర్షణీయమైన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసారు. ఈ ఫోటోగ్రాఫ్ లో సితార ఘట్టమనేని ట్రెడిషనల్ లుక్‌లో ఎంతో అందంగా కనిపించారు. ఫ్రేమ్‌లో ఎందరు ఉన్నా సితార యూనిక్ నెస్ ప్రత్యక్షంగా ఎలివేట్ అవుతోంది.ఇక ఇదే వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ – ఉపాసన జంట ప్రత్యేక ఫోటో ఆన్‌లైన్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఉపాసన స్టైలిష్ లేత గోధుమరంగు ఎంబ్రాయిడరీ దుస్తుల్లో కనిపించగా, రామ్ చరణ్ క్లాసిక్ సూట్‌లో స్మార్ట్ గా కనిపించారు. ఇదే వేడుకకు జూనియర్ ఎన్టీఆర్ – లక్ష్మీ ప్రణతి దంపతులు కూడా హాజరయ్యారు. ఈవెంట్‌లో మహేష్ బాబు కుమార్తె సితార నేవీ బ్లూ షరారా దుస్తుల్లో అందంగా కనిపించగా, నమ్రత ఎరుపు రంగు డిజైనర్ దుస్తుల్లో ట్రెడిషనల్ గా కనిపించారు. ఈ ఫోటోలకు నమ్రత అందమైన క్యాప్షన్ ని జోడించారు. చివరి రాత్రి.. అంతిమంగా నితీష్‌రెడ్డి– కీర్తి జంటకు జీవితాంతం ప్రేమ, ఆనందం కలగాలని కోరుకుంటున్నాను! అని తెలిపారు. అంతకుముందు నమ్రతా ప్రీ-వెడ్డింగ్ వేడుకల నుండి ఫోటోలను షేర్ చేసారు. ఇందులో చరణ్– ఉపాసన దంపతులు సహా ఇతర ప్రముఖులు ఉన్నారు. సంగీతం, నృత్యంతో ఘనమైన వేడుకలో స్టార్ సెలబ్రిటీలు సందడి చేసారు. ప్రస్తుతం ఈ పెళ్లి వేడుక నుంచి త్రోబ్యాక్ ఫోటోలు ఇంటర్నెట్ లోకి విడుదలవుతున్నాయి. వాటిని అభిమానులు వైరల్ గా షేర్ చేస్తున్నారు.

## ప్రభాస్ 'బక' – ప్రశాంత్ వర్మ ప్లాన్ ఏంటీ?

ప్రభాస్ ప్రతి ప్రాజెక్ట్‌ను ఓ కొత్త లెవెల్ కు తీసుకెళ్లే హీరో. ఆయన కొత్త సినిమాల ప్రకటనలు ఎప్పుడూ అంచనాలను పెంచేస్తాయి. ఇప్పుడు దర్శకుడు ప్రశాంత్ వర్మతో కలిసి ఒక కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న ఈ భారీ చిత్రానికి 'బక' అనే టైటిల్ పరిశీలనలో ఉందట. మహాభారతంలోని బకాసురుడి కథ ఆధారంగా రూపొందనున్న ఈ ప్రాజెక్ట్, మరోసారి ప్రభాస్ క్రేజ్‌ను పెంచేలా ఉండబోతుందని తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ తన 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతేకాదు, 'హనుమాన్' కథను మరో దశకి తీసుకెళ్లేందుకు 'జై హనుమాన్' చిత్రాన్ని కూడా ప్రకటించాడు. ఈ యూనివర్స్‌లో భాగంగా ప్రభాస్‌తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని, అందుకు 'బక' అనే టైటిల్ ఫిక్స్ చేశారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు వచ్చిన పౌరాణిక, మైథలాజికల్ సినిమాల నుంచి ఈ సినిమా పూర్తిగా విభిన్నంగా ఉండబోతుందట. ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఈ కొత్త ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసికున్నాడు అనే విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నాడని రకరకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ', 'సలార్ 2', 'రాజా సాబ్' లాంటి భారీ సినిమాల్లో నటిస్తూనే, ప్రశాంత్ వర్మ సినిమాను అంగీకరించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రం పూర్తి స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ గా ఉండబోతుందని, ప్రభాస్ మరోసారి అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్. మహాభారతంలో బకాసురుడు అనే రాక్షసుడి కథ అందరికీ తెలిసినదే.



గ్రామస్తుల నుంచి బలిగా మనుషులను తీసుకునే బకాసురుడి ప్రస్థానం, ఆఖరికి భీముడి చేతిలో అతను ఎలా ఓడిపోయాడన్నదే ప్రధాన కథ. అయితే, ప్రశాంత్ వర్మ ఈ కథను మరో లెవెల్‌కి తీసుకెళ్లి, మోడరన్ స్టైల్‌లో మలచబోతున్నాడని సమాచారం. ఈ ప్రాజెక్ట్ కూడా ఆయన క్రియేట్ చేస్తున్న మైథలాజికల్ యూనివర్స్‌లో భాగమై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు 'బక' గురించి అధికారికంగా ఏ సమాచారం రాలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ పైన బిగ్ బజ్ నడుస్తోంది. 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ మైథలాజికల్ ఫ్రాంచైజీని విస్తరించాలనే ఆలోచనలో ఉన్నాడని, అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోందని టాక్. మరి, 'బక' అఫీషియల్‌గా ఎప్పుడెప్పుడు అనౌన్స్ అవుతుందో చూడాలి.




## శ్రీకాంత్ ఓదెల కొత్త ప్రయోగం.. నిజమైన కథగా 'గులాబీ'

'దసరా' సినిమాతో తనదైన ముద్ర వేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరో కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యాడు. ప్రస్తుతం నాని ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాను డైరెక్ట్ చేస్తూనే, ఆయన నిర్మాతగా అడుగుపెట్టాడు. 'సమ్మక్క సారక్క క్రియేషన్స్' పేరుతో ఓ కొత్త నిర్మాణ సంస్థను స్థాపించి, టాలెంటెడ్ టీం తో కలిసి కొత్త ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను ఆయనతో పాటు అనురాగ్ రెడ్డి, శరత్ చంద్రల 'చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్' కలిసి నిర్మించనున్నాయి. చిత్రానికి 'అల్ అమీనా జారియా రుక్సానా'స్ గులాబీ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్‌ను అనౌన్స్ చేయడానికి ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో నల్ల చీర కట్టిన ఓ యువతి సరిహద్దు ప్రాంతంలో నడుస్తూ ఉండగా, చుట్టూ ఎర్ర గులాబీలు కురుస్తున్నట్టు చూపించారు. ఈ మిస్టీరియస్ లుక్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచేలా ఉంది. ఈ ప్రేమ కథ 2009లో జరిగిన నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కనుంది. గోదావరిఖని ప్రాంతంలో ఒక యువతి తాను ప్రేమించిన వ్యక్తిని ఎలా ప్రేమించిందో, ఆ ప్రేమ ఎంత తీవ్రంగా ఉంది అనే కోణంలో ఈ చిత్రం తెరకెక్కించనున్నారు. ఇది యధార్థ సంఘటనల ఆధారంగా రాసిన కథ కావడంతో, సినిమా ఎమోషనల్ కనెక్ట్ చాలా బలంగా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాకు డైరెక్టర్‌గా చేతన్ బండి వ్యవహరిస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల కథను అందించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా చూసుకుంటుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే 'దసరా' సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న శ్రీకాంత్, ఇప్పుడు కొత్త కథతో మరో ఆసక్తికరమైన లవ్ స్టోరీకి బాహుళ్యాన్ని ఇచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. టీమ్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే ప్రధాన తారాగణం మరియు సాంకేతిక బృందం వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ ప్రేమకథలో ఎలాంటి ఎమోషనల్ లేయర్స్ ఉంటాయో, అది ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి. కొత్త కథలతో ప్రేక్షకుల్ని మెప్పించడంలో ముందుండే చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, శ్రీకాంత్ ఓదెల నిర్మాణ భాగస్వామ్యం కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీగా అంచనాలు ఉన్నాయి. ప్రత్యేకంగా గోదావరిఖని నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని, ఇందులో ప్రేమ, సంఘర్షణ, భావోద్వేగాలు ప్రధానంగా నడిపించబోతున్నాయని అంటున్నారు. మరి ఈ కథ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.



## గోపీచంద్ 33.. 7వ శతాబ్దానికి వెళ్ళనున్న మాస్ హీరో!

టాలీవుడ్ మాస్ హీరో గోపీచంద్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించాడు. వరుసగా మాస్, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన ఈసారి సరికొత్త జోనర్‌లో అడుగుపెట్టనున్నాడు. టెక్నికల్‌గా అద్భుతమైన కథలను ఎంచుకునే దర్శకుడు సంకల్ప్ రెడ్డితో కలిసి ఓ భారీ పీరియాడికల్ డ్రామా చేయబోతున్నాడు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమా లాంచ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది. గోపీచంద్ 33వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం 7వ శతాబ్దానికి చెందిన ఓ ఆసక్తికరమైన చారిత్రక సంఘటన ఆధారంగా ఉంటుందని తెలుస్తోంది. దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పటికే 'ఘాజీ', 1' వంటి సినిమాలతో తన సాంకేతిక నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. ఇప్పుడీ ప్రాజెక్ట్‌ను కూడా విభిన్నమైన కథ, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నాడు. గోపీచంద్ కెరీర్‌లో ఇదొక కొత్త ప్రయోగమని, ఇప్పటి వరకు ఆయన చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నాడని మేకర్స్ తెలిపారు. సినిమా లాంచ్ సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అంచనాలను రెట్టింపు చేసింది. మాస్ హీరో గోపీచంద్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారని, ఈసారి గెటప్ కూడా పూర్తిగా డిఫరెంట్‌గా ఉండబోతుందని తెలుస్తోంది. పీరియాడికల్ నేపథ్యంలో టెక్నికల్‌గా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించే ఈ సినిమాకు ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని చిత్ర బృందం తెలిపింది. టాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో చారిత్రక నేపథ్యంలో తెరకెక్కిన సినిమాలు మంచి విజయాలు సాధించాయి. 'సైరా', 'రుద్రంగి', 'హనుమాన్' లాంటి చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు గోపీచ ంద్ కూడా అలాంటి ఓ భారీ పాన్ -ఇండియా ప్రాజెక్ట్‌లో భాగం కా వడం విశేషం మేకర్స్ ఇప్పటికే భారీ బడ్జెట్‌ను కేటాయించారని, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో హాలీవుడ్ స్థాయిలో పని చేయనున్నారని సమాచారం. ఈ సినిమా గురించి దర్శకుడు సంకల్ప్ రెడ్డి మాట్లా డుతూ, "ఇప్పటి వరకు సినిమా తెరపై చూడని ఓ భారతీయ చారిత్రక సంఘటనను అత్య ద్భుతంగా చూపి ంచబోతున్నాం. ప్రేక్షకులు ఖచ్చితంగా కొత్త అనుభూతిని పొందేలా కథను మలిచాం" అంటూ చెప్పుకొచ్చాడు. గోపీచంద్ మారనుందని, ఆయన పాత్ర కోసం ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నారని అంటున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. గోపీచంద్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్రబృందం ధీమాగా చెబుతోంది. మరి 7వ శతాబ్దం కథతో గోపీచంద్ యాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.





# ఉగాది ఏర్పాట్లపై సమావేశం

## మార్చి 27 నుంచి 31 వరకు ఉగాదిమహోత్సవాలు నిర్వహింపబడనున్నాయి





.శ్రీశైలం(విజయ సారథి):ఐదురోజులపాటు జరుపబడనున్న ఈ మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కార్యాలయంలోని సమావేశ భవనములో కార్యనిర్వహణాధికారివారు సోమవారం దేవస్థానం వివిధ శాఖాధిపతులు, పర్యవేక్షకులతో సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా క్షేత్రానికి విచ్చేసే భక్తులందరితో మర్యాదగా మెలగాలని, ప్రతీ భక్తుడిని ఒక అతిథిగా భావించాలని సూచించారు.ఉగాది ఉత్సవాలు మార్చి 27వ తేదీన ప్రారంభమవుతున్నప్పటికీ వారం రోజులు ముందుగానే భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందని చెబుతూ, ఈ నెల 20వ తేదీకంతా కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.ఉగాది ఏర్పాట్లపై ఈ నెల 1వ తేదీన జరిగిన సన్నాహక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి అన్నివిభాగాలు కూడా తగు కార్యాచరణ ప్రణాళికలతో ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.ముఖ్యంగా ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోపం లేకుండా పరిపూర్ణంగా జరగాలని వైదిక సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఉత్సవ పూజాదికాలు అన్నీ కూడా నిర్దేశించబడిన సమాయానికి ప్రారంభించాలని వైదిక సిబ్బందికి సూచించారు.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు దాదాపు 12 లక్షల లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రసాదాల తయారీ విభాగాన్ని ఆదేశించారు.ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని, కావున కాలిబాట మార్గములో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలన్నారు.ముఖ్యంగా కాలిబాటలో భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాటు చేసినట్లుగానే కైలాసద్వారం వద్ద అదనపు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా కైలాసద్వారం, భీమునికొలను మార్గములో సింటెక్సు ట్యాంకులను నెలకొలిపి మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు.భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించి ఆ క్రమంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహాశివరాత్రిలో వేయబడ్డ మంచినీటి కుళాయిలన్నింటిని కూడా ఉగాది ఉత్సవాలలో కూడా వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం మరియు కైలాద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా దర్శనం క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు.కాలిబాట మార్గంలోని నాగలూటి, పెచ్చెర్వు, కైలాసద్వారం మొదలైన చోట్ల మరియు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలలో క్షేత్రపరిధిలో కూడా పలుచోట్ల భక్తులు అన్నదానం చేస్తుంటారని, అన్నదాన బృందాలన్నింటికి దేవస్థానం తరుపున ఆయా ఏర్పాట్లను చేయాలని ఇంజనీరింగ్ మరియు అన్నప్రసాద వితరణ విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా అన్నదాన ప్రాంతాలలో పైప్ పెండాల్స్, లైటింగు ఏర్పాటు, మంచినీటి సరఫరా ఏర్పాటు ఉండాలన్నారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతర మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే ఏర్పాట్లు చేయాలని అన్నదాన, ఆలయ మరియు క్యూల నిర్వహణ విభాగాలను కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. ఎండతాకిడి అధికంగా ఉన్నందున క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్లలో అవసరమైనచోట్ల కూలర్లను కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల షామియానాలు, పైప్పెండాల్స్ (చలువ పందిర్లు) మొదలైనవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీలైనన్నీ ఎక్కువ ప్రదేశాలలో ఈ ఏర్పాట్లు ఉండాలన్నారు. చలువపందిర్లు వేయబడిన అన్ని ప్రదేశాలలో కూడా తగినంత విద్యుద్దీకరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. అదేవిధంగా మంచినీరు కూడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని క్షేత్రపరిధిలోని పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థానం అతిథిగృహాల ప్రాంగణం, ఉద్యానవనాలు, తాత్కాలిక వసతిప్రదేశాలు మొదలైన చోట్ల వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఈ తాత్కాలిక లైటింగ్ను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.భక్తులకు సేవలను అందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకోవాలని ప్రజాసంబంధాల అధికారివారిని ఆదేశించారు.ఆలయంలో స్వచ్ఛంద సేవలను అందించే సేవకులకు నిర్ణీత వేళలలో షిఫ్టులను నిర్ణయించి వీరికి తదనుగుణంగా తాత్కాలిక గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు.లక్షలాదిసంఖ్యలో భక్తులు వస్తున్న కారణంగా దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.గుండెజబ్బులు మొదలైన వాటికి అత్యవసరమైన మందులు, కాలినడకన వచ్చే భక్తులకు బొబ్బల నుండి ఉపశమనం కల్పించేందుకు పూతమందులు (ఆయింట్మెంట్?మందు) మొదలైన వాటితో పాటు అవసరమైన సూది మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యవిభాగాన్ని ఆదేశించారు.ముఖ్యంగా క్షేత్రపరిధిలోనూ మరియు కైలాసద్వారం మొదలైనచోట్ల జిల్లా వైద్యశాఖ సహకారముతో తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణకుగాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో చేపట్టినట్లుగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య పనులకు గాను దేవస్థానం పారిశుద్ధ్య సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారివారిని ఆదేశించారు.ఎప్పటికప్పుడు చెత్తచెదారాలను తొలగించేందుకుగాను అవసరమైన సంఖ్యలో ట్రాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.క్షేత్రపరిధిలో పలుచోట్ల గల శాశ్వతమరుగుదొడ్లను భక్తులు వినియోగించుకునేందుకు వీలుగా వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. వీటితో పాటు పలుచోట్ల తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రపరిధిలో బహిరంగ మలమూత్రవిసర్జనను నిషేధించిన విషయమై సూచికబోర్డుల ద్వారా భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడభాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు.మహాశివరాత్రికి ఏర్పాటు చేసినట్లుగానే భక్తుల సౌకర్యార్థం అవసరమైన మేరకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కన్నడ భక్తి సంగీతవిభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు కన్నడ ప్రవచనాలు, కన్నడ భక్తినాటకాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారి వారిని ఆదేశించారు.ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతాళగంగమెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, సెంట్రల్ పార్కింగ్, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కాలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో సిబ్బందిని నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమాచార కేంద్రాలలో కన్నడ ప్రాంతాల స్వచ్ఛందసేవకులను ఏర్పాటు చేసుకుని వారి సహకారంతో భక్తులకు తగు సమాచారాన్ని అందజేయాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...

## రాజుపాలెం ఆర్ అండ్ బి రోడ్డు వద్ద ట్రాఫిక్ తీవ్ర అంతరాయం

కాకినాడ(విజయ సారథి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో జరిగింది. కాకినాడ జిల్లా కిర్లంపూడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన చిల్లంగి గ్రామానికి చెందిన కొప్పన అప్పారావు (29) అనే యువకుడు చిల్లంగిలో తాపీ పని ముగించుకుని వీరవరం అత్తారింటికి మోటార్ బైక్ పై వెళ్తుండగా రాజుపాలెం గ్రామం చేరుకునేసరికి కిర్లంపూడి వైపు నుండి రాజుపాలెం గ్రామం వైపు వెళ్తున్న లారీ సడన్ గా బ్రేక్ వేయడంతో వెనుక వైపు వెళ్తున్న మృతుడు మోటార్ బైక్ కి వెళ్తున్న అప్పారావు వెనుకనుండి లారీ నీ ఢీకొట్టడంతో తలకి తగిలిన తీవ్ర గాయంతో అప్పారావు అక్కడక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య తో పాటు నాలుగు సంవత్సరాల కుమార్తె, రెండు నెలల కుమారుడు సంతానం ఉన్నారని తెలిపారు. విషయం తెలిసిన మృతుని యొక్క బంధువులు ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం 10:30 వరకు సామర్లకోట- ప్రత్తిపాడు కు సంబంధించి రాజుపాలెం యాక్సిడెంట్ జరిగిన స్థలం వద్ద ట్రాఫిక్ బంద్ చేసి మృతుని భార్యకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమస్య ను పరిష్కరించి మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ కేసును కిర్లంపూడి ఏఎస్ఐ బి ఎస్ వి ఎన్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్




కడప(విజయ సారథి):ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.×ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..× ×ఖాజీపేట నండిపాడుకు చెందిన లింగారెడ్డి రవనమ్మ ఎన్టీఆర్ వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. ×చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన వి.ఆర్. శుభాషనమ్మ తన భర్త ఏపీఎస్ ఆర్టీసీ లో పని చేస్తూ 1999 సంవత్సరం మరణించారని, కారుణ్య నియామకం కింద పిల్లలకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరారు.×కాశీనాయన మండలం వారికుంట్ల గ్రామానికి చెందిన పి. నాగమ్మ సర్వే నెం. 140లో 0.40 సెంట్లు స్థలం కలదని, అందులో తన ఇంటి స్థలం కు సర్వే చేయించి హద్దులు చూపే వరకు పక్కవారు నిర్మాణం నిలుపుదల చేయించాలని అభ్యర్తించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 12 వ తేదీ జరిగే ఫీజు పోరు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## పత్తిపాడు వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

కాకినాడ(విజయ సారథి): మార్చి 12వ తేదీన వైసీపీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత వైయస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకుయువతపోరుకార్యక్రమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కిర్లంపూడి లో ప్రత్తిపాడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు.ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరు యువత పోరు కార్యక్రమాలు ..విద్యార్థులను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిందని జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఉన్నత విద్యను అందించి పథకాలు అమలు చేస్తే కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను నాశనంచేసిందని, కూటమి ప్రభుత్వంఅబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల జీవితాలను నాశనం చేశారన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేసి.జగన్ తెచ్చిన పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి చేయాలని గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగు చేయాలి.. కిసాన్ మేళాలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 10, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజీనేపల్లి మండలం పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతుల కోసం శాస్త్రవేత్తల సమక్షంలో కిసాన్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి వేరుశనగ, వరి, మొక్కజొన్న, మినుము పంటలపై అవగాహన కార్యక్రమాలు, వివిధ వ్యవసాయ అంశాలపై నమూనాల ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల డెమో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అదనంగా అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులు, శాస్త్రవేత్తలతో వివరణాత్మక చర్చ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ.. వివిధ కంపెనీల స్టాల్స్‌ను సందర్శించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయండి

## ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి భారీ ఎత్తున తరలి రావాలని జనసైనికులకు పిలుపు.




కర్నూలు(విజయ సారథి):వైసిపి నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించబోమని హెచ్చరికవైఎస్ఆర్సిపి 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళండి లేదా పదవికి రాజీనామా చేయండి.జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు అన్నారు.ఈనెల 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూల్ నగరం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన కార్యాలయంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింత సురేష్ బాబు గారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురంలోని పెద్ద ఎత్తున నిర్వహిం చబోతున్నామని ఇప్పటికే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశం మేరకు సన్నాహక సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశాలలో 14 నియోజకవర్గాల సమన్వ యకర్తలు, మండల అధ్యక్షులకు విధి విధానాలు తెలియజేసి పెద్ద ఎత్తున తరలి వచ్చి దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా ఈ సభ ఉండబోతుందని ప్రతి ఒక్క జన సైనికుడు ఆవిర్భావ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం తో రాష్ట్ర ముందుకు దూసుకెళ్తుందని ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని 2019 వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పై, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిపై వ్యక్తిగతంగా దూషిస్తూ మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వైయస్సార్సీపి నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వెళ్లలేని మీరు కూడా పవన్ కళ్యాణ్ గారి స్థాయి గురించి మాట్లాడడం సరికాదని అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాలని లేదంటే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్,పీబీవీ సుబ్బయ్య, వై బజారి, షబ్బీర్, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుల్మార్గ్ ఫ్యాషన్ షోపై వివాదం.. జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో రచ్చ



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో మార్చి7న ఫ్యాషన్ షోపై నిర్వహించడంపై వివాదం చెలరేగింది. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసంలో ఈ కార్యక్రమం జరుగడంపై విమర్శలు వెల్లువెత్తాయి. సోమవారం జమ్ముకశ్మీర్ అసెంబ్లీని ఈ అంశం కుదిపేసింది. అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ), పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ), స్వతంత్ర సభ్యులు ఈ అంశాన్ని సభలో లేవనెత్తారు. అశ్లీల కార్యక్రమాన్ని ఖండించారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసిందని ఆరోపించారు. ముస్లిం ప్రజలు రంజాన్ ఉపవాసాలు పాటిస్తున్నప్పుడు అలాంటి కార్యక్రమం ఎలా జరిగిందో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.కాగా, ఫ్యాషన్ షోపై వివాదం అనవసరమైన అంశమని బీజేపీ సభ్యులు వాదించారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను అంగీకరించాలని అన్నారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా సభలో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించిందని తెలిపారు. ‘గుల్మార్గ్‌లో జరిగిన ప్రైవేట్ కార్యక్రమం ప్రజల మనోభావాలను దెబ్బతీసింది. ఇలాంటి కార్యక్రమాలు ఏ సమయంలోనూ జరుగకూడదు. ఈ ఫ్యాషన్ షోతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. వారు (నిర్వాహకులు) ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఇది ఒక హోటల్‌లో నిర్వహించిన ప్రైవేట్ షో. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు’ అని సభకు వివరించారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం(విజయ సారథి):ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం పట్టణంలోని కమలానగర్ లో ఉన్న శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 16,623 గాను 16,367 మంది హాజరు కావడం జరిగినది. 256 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఒకేషనల్ విద్యార్థులు 1,780 గాను 1,737 మంది హాజరు కావడం జరిగగా, 43 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఈ సందర్భంగా కన్వీనర్ ఁ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 5 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 12 పరీక్షా కేంద్రాలను కస్టోడియన్లు 13 పరీక్షా కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగింది. జిల్లా కలెక్టర్ తో పాటు కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ4 విధానం అమలు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం (ఖ4)తో "ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి" అనే వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్లోని 10 సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్యపేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనుందని, ప్రభుత్వం, దాతలు, ప్రజా భాగస్వామ్యంతో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందన్నారు.. సామాజికంగా, ఆర్థికంగా పైనున్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగునున్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధానమన్నారు. దీనిపై ప్రజల సూచనలను కూడా తీసుకోవడం జరుగుతోందన్నారు... మార్చి 9 నుండి 25 వరకు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లేదా హెచ్‌టీటీపీఎస్: //స్వర్ణాంధ్ర.ఏపీ. జీఓవీ.ఇన్/పీ4 లింక్ ద్వారా అభిప్రాయాలు తెలియజేస్తే వారి సలహాలను ప్రశంసిస్తూ ఒక ప్రశంసా పత్రాన్ని కూడా అందచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖ4 విధానం కాన్సెప్ట్ ను తెలియచేస్తూ మారథాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం, విశ్వవిద్యాలయాలు/కళాశాలలలో అవగాహనా ఖ4 కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు...



# అమకతాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

క్రిష్ణగిరి(విజయ సారథి):మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ జాతిని చైతన్య పరిచేందుకు ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేయడం జరుగుతుంది అందులో భాగంగానే ఈరోజు కర్నూలు జిల్లా, క్రిష్ణగిరి మండలం,అమకతాడు గ్రామం ఊరి బయట నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని ఊరేగింపుగా డప్పులతో మరియు డీజేలతో గ్రామస్తులు మహిళలు యువకులు ఘన స్వాగతం పలికారు మాదిగ పేట లో మాదిగల ఆత్మగౌరవ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు ఈ జెండా ఆవిష్కరణకు




ముఖ్యఅతిది లు గా ఎంఎస్పీ జాతీయ నాయకులు శ్రీ గుండాల ఈశ్వరయ్య మాదిగ గారు, విశిష్ట అతిథిగాఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ పాల్గొని జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి జిక్కి పవన్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెస్పీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ గారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ ఫలాల కోసం అలుపెరుగని పోరాటంలో భాగంగా హక్కుల కోసం పోరాటం చేస్తూ సమాజంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా పోరాటం చేస్తూ ఆరోగ్యశ్రీ పథకం, వృద్ధుల వితంతువుల పెన్షన్ పెంపు కొరకు, వికలాంగుల ఆత్మగౌరవం కొరకు మరియు వారి హక్కుల కోసం పోరాటాలు చేయడం జరిగింది ఈ 30 సంవత్సరాల పోరాటానికి ఫలితంగా గత సంవత్సరం 2024 ఆగస్టు ఆగస్టు 1తేదీన ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఆయన అన్నారు గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసాన్ని అందించాలని ప్రతి ఒక్క రంగంలో మాదిగలము రాణించాలని ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండి రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి కేశవయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు మాసపోగు బజార్ మాదిగ, పరిగెల ఎల్లన్న మాదిగ, నాయకంటి గిడ్డయ్య మాదిగ, జె.బజార్ మాదిగ, డోన్ ఎంఎస్పి మండల నాయకులు పులి పెద్దయ్య మాదిగ, పడి సుంకన్న, గ్రామస్తులు గంగాధర్, కారన్న, మాణిక్యం,మధు కృష్ణ, బ్రహ్మయ్య, మధు,రమేష్, సురేష్ మరియు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించండి

### పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న పిజిఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ఫిర్యాదులన్నింటినీ డాక్యుమెంట్లతో సహా పిజిఆర్ఆర్ఎస్ పోర్టల్ కు అప్లోడ్ చేయాలన్నారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అనాలసిస్ రిపోర్టును క్షుణ్ణంగా అధ్యయనం చేసి గ్యాప్ ను సరి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యను సరైన రీతిలో పరిష్కరించకుండా ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ?పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.1) నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ లో ఉన్న న్యూ మెట్రో షూ మార్ట్ లో ఓఖీఖ ధరల కంటే షూస్ ను అధిక ధరలకు వినియోగదారులకు విక్రయించడమే కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని సంబంధిత దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ నివాసి మధుశేఖర్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.2) డోన్ మండలం ఉడుములపాడు గ్రామ వాస్తవ్యుడు లక్ష్మయ్య తనకు గ్రామ పొలిమేర లో సర్వే నంబర్ 176/2 లో 1.50 సెంట్ల పొలం ఉన్నదని.... మా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నామని ప్రస్తుతం సంబంధిత పొలంను మిగులు భూమిగా ఆన్లైన్లో చూపిస్తోందని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



# అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి


### పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వెంటనే పోర్టల్ లో నమోదు చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు(విజయ సారథి): అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం వచ్చిన అర్జీలను వెంటనే పోర్టల్ లో రిజిస్టర్ చేయమని చెప్పినప్పటికీ, ఇంకా కొన్ని మండలాల్లో నమోదులో జీరో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..అర్జీలు వచ్చిన వెంటనే పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అర్జీలను నాణ్యతగా, అర్జీ దారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అర్జీలను క్లోజ్ చేసేటపుడు వ్యక్తిగతంగా అర్జీదారులతో మాట్లాడి, అర్జీలకు పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఓడీలు/ఆర్డిఓలు/తహశీల్దార్లు/ఎంపిడిఓలు సిఎంఓ ఫిర్యాదుల విషయంలో కూడా పౌరులను సంప్రదించకుండా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు..ఫిర్యాదులను పరిష్కారం చేసే సమయంలో అధికారులు అర్జీదారునితో ఖచ్చితంగా మాట్లాడి, వారికి ఎండార్స్మెంట్ అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల ఎండార్స్మెంట్ ను ఆడిట్ చేయడంలో కూడా వెనుకబడి ఉన్నారని, ఆడిట్ చేయడంలో పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సీఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 18, పత్తికొండ ఆర్డిఓ వద్ద 14, కర్నూల్ ఆర్డిఓ వద్ద 16, ఏడి సర్వే వద్ద 2, పోలీసు శాఖలో 2, దేవాదాయ శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిపిఓ, కర్నూలు డిఎస్పి, ఏపీఎమ్ఎస్ఐడిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి జెడ్ఎం లో వద్ద ఒక్కొక్క అర్జీ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని గడువు లోపు, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య రెవెన్యూ శాఖలో అర్జీలను గడువు లోపు త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లకి సేవ యాగంటి



(విజయ సారథి):యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.?

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 122 ఫిర్యాదులు



కర్నూలు(విజయ సారథి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన . జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) హైదరాబాదులో బిందు కన్సల్టెన్సీ పేరుతో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 60 వేలు తీసుకొని అశ్విని, సాయిక్రిష్ణ, హిమ బిందు కలిసి మోసం చేశారని కర్నూలు, లక్ష్మీ పురం కు చెందిన రమేష్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 2) డబ్బులు తీసుకొని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని కర్నూలు, చిదంబరావు స్ట్రీట్ కు చెందిన హుస్సేన్ సాబ్ ఫిర్యాదు చేశారు.3) కూమార్తె ఆస్తి కోసం వేధిస్తున్నదని న్యాయం చేయాలని కర్నూలు, ఫరీదా బేగం ఫిర్యాదు చేశారు.4) తుంగభద్ర ఇండస్ట్రీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ లిమిటెడ్ కర్నూలు, కల్లూరు పరిధిలో కొందరు వ్యక్తులు ఒక ఇంటికి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి , రిజిస్ట్రేషన్ చేశారని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన సుజాత ఫిర్యాదు చేశారు. 5) నా పొలంలోకి రస్తా పోయే విధంగా చేసి నా పంటను కాపాడుకునే విధంగా న్యాయం చేయాలని దేవనకొండ మండలం, తెర్నెకల్లు గ్రామానికి చెందిన రంగస్వామి ఫిర్యాదు చేశారు. 6) అర్ధ రాత్రి దాటిన తర్వాత మా ట్రక్కు వాహనాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు డిజీల్ దొంగలిస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు , కొత్తపేటకు చెందిన మునవర్ భాషా ఫిర్యాదు చేశారు. 7) మా నాన్న కు ఇద్దరు కుమారులం . మా నాన్న తెలుగు గంగ ప్రాజెక్టు లో పని చేస్తూ చనిపోయాడు. తర్వాత మా నాన్న సంతకంను మా అన్న ఫోర్జరీ చేసి నాకు తెలియకుండా మా నాన్న ఉద్యోగం పొందాడని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన దేవనాయక్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

### పన్ను తగ్గింపులు అడగొద్దు.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రిక్వెస్ట్..!

హైదరాబాద్, మార్చి 10, పన్ను తగ్గింపులు కోరవద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కార్ల పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి డబ్బు అవసరమన్నారు. భారత్‌లో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9శాతానికి తగ్గుతుందన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేయొద్దన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని.. పన్నులు తగ్గిస్తే.. మరింత డిమాండ్ చేస్తారన్నారు. ఇది మానవ మస్తత్వం అన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com